# భారత్ శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 248 | హైదరాబాద్ | శుక్రవారం 27-03-2026 | పేజీలు : 12 | వెల : 1.00




రామరాజ్య స్థాపనకు మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి: సీఎం రేవంత్



అసెంబ్లీని నడపలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం

## క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది

- ఈ నెల 28, 29 తేదీల్లో క్రీడాపోటీలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం
- కీలక పద్దులపై చర్చలు కొనసాగుతుండగా ఆటలపోటీలు ఎందుకని కేటీఆర్ ప్రశ్న
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని విమర్శ

హైదరాబాద్ : ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన తరువాయి 11లో

## ఈ రెండు రంగాలకు అత్యంత ప్రాధాన్యం



11లో

- రాష్ట్రానికి మరిన్ని సీఎస్ఆర్ నిధులు రావాలన్న ముఖ్యమంత్రి
- తెలంగాణలో కంపెనీలు ఏర్పాటు చేసి వేరే చోట ఖర్చు పెడితే ఎలా అని ప్రశ్న
- సీఎస్ఆర్ నిధుల సమీకరణ, వినియోగం కోసం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని సూచన

## పశ్చిమాసియా యుద్ధం..

# నేడు సీఎంలతో ప్రధాని సమావేశం

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్న ప్రధానమంత్రి
- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడనున్న మోదీ
- సంక్లిష్ట పరిస్థితులు సుదీర్ఘంగా కొనసాగే అవకాశముందన్న ప్రధాని

11లో





11లో

పుతిన్ నుంచి ఇరాన్‌కు డ్రోన్ల డెలివరీ..

## అమెరికా కదలికలపై రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ చేరవేత!


- రష్యా ఇరాన్ మధ్య యుద్ధ సమయంలోనూ కొనసాగుతున్న స్నేహ బంధం
- ఇరాన్ డిజైన్లతో రష్యాలో తయారైన గెరాన్2 డ్రోన్లు
- ఈ డ్రోన్లను దశలవారీగా ఇరాన్‌కు పంపుతున్న రష్యా

## అబుదాబిపై ఇరాన్ క్షిపణి దాడి ..

# శకలాలు మీద పడి భారతీయుడి మృతి

- అబుదాబిలో కూల్చివేసిన క్షిపణి శకలాలు పడి ప్రమాదం
- ఈ ఘటనలో ఒక భారతీయుడు, ఒక పాకిస్థానీ మృతి
- మరో భారతీయుడితో పాటు ముగ్గురికి గాయాలు
- ఇరాన్ నుంచే దాడులు జరుగుతున్నాయని యూఏఈ వెల్లడి

11లో






11లో

ఆస్ట్రేలియాలోకి ఇరాన్ పౌరులకు

## ‘నో ఎంట్రీ’..

- పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ భద్రత దృష్ట్యా నిర్ణయం
- ఇప్పటికే జారీ చేసిన వీసాలను కూడా తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్టు ప్రకటన
- తాజా నిర్ణయంతో ఇరాన్ విద్యార్థులు, పర్యాటకులకు తీవ్ర ఇబ్బందులు



11లో

ఇరాన్ చమురు కొనుగోలు వార్తలపై

## క్లారిటీ ఇచ్చిన రిలయన్స్ ఇండస్ట్రీస్

- ఇరాన్ నుంచి ముడి చమురు కొనుగోలు చేశామన్న వార్తలను ఖండించిన రిలయన్స్
- ఈ కథనాలు నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి అని ప్రకటన
- సముద్రంలో చిక్కుకున్న ఇరాన్ చమురుపై యూఎస్ తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేత




మోత ప్రారంభం..

## పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నయారా

- వినియోగదారులకు షాక్ ఇచ్చిన నయారా ఎనర్జీ
- లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 పెంపు
- ఇండస్ట్రియల్ డీజిల్ లీటరుకు రూ. 22 పెంపు

11లో

## చంద్రబాబు పక్కా ప్రణాళికతో ఉన్నారు

కుప్పంలో నారా భువనేశ్వరి

11లో





భాగ్యనగరంలో

శ్రీరామనవమి శోభాయాత్ర..

## ట్రాఫిక్ ఆంక్షలు

- సీతారాంబాగ్ ఆలయం నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర
- ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు
- పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు 11లో

# సంపాదకీయం

## అత్యాచారం కంటే వరకట్న మరణాలే ఎక్కువ..

బయట ఎలాగూ భద్రత లేదు.. అమ్మ కడుపులో కూడా సెక్యూరిటీ లేకపోతే ఎలాగమ్మా.. కార్తికేయ సినిమాలో గర్భవిచ్ఛితి చేసుకోవడానికి వచ్చిన ఓ మహిళలను ఉద్దేశించి హీరో పలికే డైలాగ్ అది. అది కేవలం సినిమా డైలాగ్ గా మాత్రమే చూడకూడదు. తరాలు మారినా.. యుగాలు మారినా.. అంతరిక్షంలోకి దూసుకెళ్తున్నా సరే సమాజంలో పాతుకుపోయిన కొన్ని దురాచారాలు మాత్రం అంతమవడం లేదు. వీటిల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది వరకట్న దురాచారం. నేటి రాకెట్ యుగంలో కూడా వరకట్న వేధింపుల వల్ల ఎందరో మహిళలు బలువుతున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో అదనపు కట్నం కోసం భర్త, అత్తింటి వారు కలిసి మహిళను అత్యంత దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. అలానే రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కు చెందిన ఓ ప్రభుత్వ టీచర్ వరకట్న వేధింపులు తాళలేక తన కూతురితో సహా ఆత్మహత్య చేసుకుంది.ఎందుకంటే బయట సమాజంలో పరిస్థితి ఇప్పుడు అంతకంటే దారుణంగా ఉంది. ఆడవాళ్లు అంటే అలుసుగా.. కడుపులో నలుసుగా చూస్తున్న క్రమంలో.. గర్భ విచిత్తులు పెరిగిపోతున్నాయి. తద్వారా ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది. దీంతో లింగ నిష్పత్తి లో విపరీతమైన అంతరాయం ఉండడంతో చాలామంది అబ్బాయిలకు వివాహాలు జరగడం లేదు.గడిచిన కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా యావత్ దేశం మొత్తం అమ్మాయిల కొరత విపరీతంగా ఉంది. పెళ్లీడుకొచ్చిన అబ్బాయిలకు అమ్మాయిలు దొరకడమే కష్టంగా మారింది. ఫలితంగా చాలామంది బ్రహ్మచారులుగానే మిగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే చాలామంది తమకు పెళ్లి జరిగితే చాలు అనే స్థాయికి దిగజారి పోయారు. కట్నాలు డిమాండ్ చేస్తే స్టేజి నుంచి ఎదురు కట్నం ఇచ్చే వరకు యువకుల పరిస్థితి మారిపోయింది. ఇంత చేసినప్పటికీ చాలామందికి పెళ్లి జరగడం లేదు.ఈ పెళ్లిళ్ల సంగతి కాస్త అటు పెడితే.. వివాహం జరిగిన తర్వాత అత్తింటి వారింట్లో అమ్మాయిలకు ఏమాత్రం భద్రత ఉండటం లేదు. ఇదేదో మేము చేస్తున్న ఆరోపణ కాదు.. టిడిపి పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి లోక్సభలో ప్రశ్న అడిగారు. దానికి కేంద్ర మంత్రి బండి సంజయ్‌గ్ర్భ్భాంతికరమైన వాస్తవాన్ని వెల్లడించారు.రెండు తెలుగు రాష్ట్రాలలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో 1304 మంది మహిళలు వరకట్నం వేధింపులతో మరణించారట. 2019 నుంచి 2023 వరకు ఆంధ్రప్రదేశ్లో 526.. తెలంగాణ రాష్ట్రంలో 776 కేసులు నమోదయ్యాయి. ఇక శిక్షల ఖరారు రేటు ఆంధ్రప్రదేశ్లో 11.5.. తెలంగాణలో 14.4% గా ఉంది. వరకట్న మరణాలలో ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు టాప్ స్థానంలో ఉన్నాయి. ఇక 2023లో దేశవ్యాప్తంగా 6156 మంది మహిళలు వరకట్నం వేధింపుల వల్ల చనిపోయారు. ఇందులో కొంతమంది ఆత్మహత్య చేసుకుంటే.. మిగతావారు హత్యకు గురయ్యారు.దేశంలో అత్యాచారాల కంటే వరకట్న మరణాలే ఎక్కువ అని వెల్లడించింది. ప్రతిరోజు సగటున 19 మంది మహిళలు వరకట్నా దాహానికి బలైపోతున్నారు. 2017-2022 మధ్య ఏటా 6,516 వరకట్న మరణాలు సంభవించాయి. 2024లో నమోదైన కేసుల్లో 17 శాతం వరకట్న వేధింపుల కేసులే. బాధితులకు సత్వర న్యాయం అందడం లేదని నివేదికలు చెబుతున్నాయి.ఈ క్రమంలో హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ సంచలన విషయాలు వెల్లడించింది. దేశంలో అత్యాచార ఘటనల కన్నా వరకట్న మరణాలే అధికంగా ఉన్నాయని.. ప్రతి రోజు సగటున 19 మంది మహిళలు వరకట్న దాహానికి బలైపోతున్నారని ఎన్‌సీబీఆర్ వెల్లడించింది. దేశంలో వరకట్న నిషేధ చట్టం అమలులో ఉన్నా సరే దారుణాలు మాత్రం ఆగడం లేదు.బ్యూరో వెల్లడించిన తాజా వివరాల ప్రకారం 2017-2022 సంవత్సరాల మధ్య దాదాపు ప్రతి ఏడాది భారత్‌లో 6,516 వరకట్న మరణాలు చోటుచేసుకుంటున్నాయి. రేప్, సామూహిక అత్యాచారం తరువాత హత్యకు గురై చనిపోయిన ఆడవారి కంటే ఈ మరణాలు 25 రెట్లు ఎక్కువ అని నివేదిక వెల్లడించింది. ఇదిలా ఉంటే 2024 సంవత్సరంలో నమోదైన 25,743 కేసుల్లో.. 4,383 కేసులు వరకట్న వేధింపుల మీద నమోదైనవే. అంటే మొత్తం నమోదైన కేసుల్లో 17 శాతం కేసులు వరకట్న వేధింపుల కేసులే ఉండటం గమనార్హం.వరకట్న వేధింపుల కేసుల విషయానికి వస్తే ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణాదిలో ఈ కేసుల సంఖ్య తక్కువగా ఉంది. అలానే నగరాల్లో కూడా వరకట్న వేధింపుల కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయి. దేశంలోని మొత్తం 19 నగరాల్లో ఢిల్లీలో అత్యధికంగా 30 శాతం వరకట్న వేధింపుల కేసులు నమోదవుతున్నాయి. ఆ తర్వాత స్థానాల్లో కాన్పూర్, బెంగళూరు, లక్నో, పాట్నా వంటి నగరాలు ఉన్నాయి. వరకట్న వేధింపులకు గురైనన వారిలో ప్రతి మూడో మహిళ మరణిస్తున్నదని నివేదిక తెలిపింది.బాధితులు చివరి వరకు కూడా న్యాయపరమైన సహాయాన్ని కోరడంలో వెనుకడుగు వేస్తుండటమే ఇందుకు కారణమని నిపుణులు తెలిపారు. అలానే ఈ కేసుల్లో సత్వర న్యాయం లభించడం లేదు. వేలాది కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. బాధితులు కూడా ఈ కేసుల్లో న్యాయ సహాయం కోరడంలో వెనకడుగు వేస్తుండటం వల్ల చాలా వరకు కేసులు తెర మీదకు రావడం లేదంటున్నారు.

# జనసేవు వైపు నేతల చూపు

కాకినాడ, మార్చి 26,

దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పెంపుతో ఏపీ పొలిటికల్స్‌లో సరికొత్త డిస్కషన్ స్టార్ట్ అయింది. ఏపీలో 175గా ఉన్న అసెంబ్లీ స్థానాలు 269కి, 25 లోక్‌సభ సీట్లు 38కి పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. సీట్ల పెరుగుదల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే ఎక్కువ ప్లస్ పాయింట్ అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. 175 సీట్లలో 164 సాధించిన కూటమి, 269 సీట్లలో 135 మ్యాజిక్ ఫిగర్‌ను ఈజీగా చేరుకోవచ్చని అంచనాలు ఉన్నాయి. అధికారంలో ఉన్న కూటమి పునర్విభజనను తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉంది. అయితే ఆల్రెడీ 175 నియోజకవర్గాల్లోనే బలమైన అభ్యర్థులు లేక ఇబ్బంది పడుతున్న వైసీపీకి..పెరిగే సీట్లలో క్యాండిడేట్స్‌ను నిలబెట్టడం, గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం పెద్ద సవాల్‌గా మారే ఛాన్స్ ఉందంటున్నారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపు ఫ్యాన్ పార్టీకి ఇబ్బందికర సిచ్యువేషన్స్‌ను క్రియేట్ చేయెుచ్చన్న చర్చ జరుగుతోంది.టీడీపీలో టికెట్ ఆశావహులు ఎక్కుగానే ఉంటారు. గత ఎన్నికల్లోనే తమకు సీటు ఇవ్వలేదని అలిగిన నేతలు..సీటు త్యాగం చేసి పదవులు దక్కట్లేదన్న అసంతృప్తిలో ఉన్న నేతలు చాలామందే ఉన్నారు. అలాంటి వారికి సీట్ల పెంపుతో అవకాశం దక్కడం పక్కా. కూటమిగా వెళ్లినా సొంత పార్టీ నేతలకు టికెట్ల కేటాయింపు చంద్రబాబుకు ఈజీ కానుంది. గత ఎన్నికలప్పుడు సీట్ల పంపకాల కోసం పడ్డ ఇబ్బందులు ఈసారి ఉండకపోవచ్చు.ఇక 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ సీట్లలో పోటీ చేసి గెలిచి వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల కోసం ఇప్పటినుంచే సమాయత్తం అవుతోంది. యువతకు ఎక్కువ అవకాశాలు ఇచ్చే యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఇలాంటి



పరిస్థితుల్లో అసెంబ్లీ, లోక్ సభ సీట్ల పెంపు జనసైనికులకు వరంగా మారే అవకాశం ఉంది. అయితే టీడీపీతో పొత్తులో ఉండటంతో తమకు రాజకీయ అవకాశాలు దక్కవేమోనన్న ఆందోళనలో ఉన్న పలువురు జనసేన నేతలకు గతంలోనే క్లారిటీ ఇచ్చారు పవన్.రిజర్వేషన్లు, స్థానిక పరిస్థితులు, పొత్తులను బట్టి టికెట్లు వస్తాయి. సీటు రాని వారికి నామినేటెడ్ పోస్టులు దక్కుతాయంటూ భరోసా ఇచ్చారు. అలా ఆయన మాటే శాసనంగా జనసేన కోసం పని చేస్తున్న వారికి సీట్ల సంఖ్య పెంపు స్వీట్ న్యూస్‌గా మారనుంది. గత ఎన్నికల్లో జనసేన నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన 21 మందిలో ఎక్కువ మంది కొత్త వాళ్లే. పైగా కార్యకర్త స్థాయి నేతలకు టికెట్ ఇచ్చి చట్టసభల్లో అడుగు పెట్టే అవకాశం కల్పించారు పవన్. రాబోయే ఎన్నికల్లో మరింత మంది యువ నేతలకు అవకాశాలు దక్కనున్నాయి. పైగా మహిళ రిజర్వేషన్లు అమల్లోకి వస్తే వీర మహిళలకు సీట్లు దక్కనున్నాయి. దీంతో ఇప్పుడు అందరి చూపు జనసేన వైపు అన్నట్లుగా మారిపోయింది సీన్.జనసేనలోకి వెళ్తే సీటు గ్యారెంటీ. ఇప్పుడీ ఈక్వేషన్ ఏపీ పొలిటిక్స్‌లో తెగ ఇంట్రెస్టింగ్‌గా మారింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశపడుతున్నవారికి జనసేన బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తోందట.

ఈసారి పొత్తులో భాగంగా జనసేనకు గతంలో కంటే డబుల్, ట్రిపుల్ సీట్లు దక్కుతాయని ఆశావహులు లెక్కలేసుకుంటున్నారు. ఏపీ అసెంబ్లీలో సీట్ల సంఖ్య 269కి చేరితే జనసేనకు యాభై నుంచి డెబ్భై ఎమ్మెల్యే సీట్లు దక్కుతాయనేది కొందరి అంచనా. ఇక లోక్‌సభ సీట్లు 38కి పెరిగితే..జనసేన పది దాకా లోక్‌సభ సీట్లలో పోటీ చేసే ఛాన్స్ ఉందనేది ఇంకో లెక్క. ఈ క్రమంలో ఇప్పటి నుంచే జనసేనలో చేరి జనంలోనూ, పవన్ దృష్టిలోనూ పడితే టికెట్ తమకే దక్కుతుందని..వన్స్ పార్టీ బీఫామ్ దక్కితే గెలుపు ఈజీ అవుతుందని మాస్టర్ ప్లాన్ వేసుకుంటున్నారట పలువురు నేతలు.జనసేన తలుపులు తెరిస్తే చాలు గాజు గ్లాస్‌లో టీ తాగేందుకు తెగ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారట పలువురు లీడర్లు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన నేతలు..జనసేనవైపు చూస్తున్నారట. అసెంబ్లీ, లోక్‌సభ సీట్ల పెంపు జనసైనికులకు, జనసేనకు నయా జోష్ తెస్తుందన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది.

==================

# 11 నగరాల్లో ఈ బస్ సౌకర్యం

తిరుపతి, మార్చి 26,

ఏపీకి కేంద్రం నుంచి ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. కేంద్రం అందిస్తోన్న పీఎం ఈ-బస్ సేవా పథకంలో భాగంగా మొదటి దశలో 11 నగరాల్లో 750 విద్యుత్ బస్సులు రాబోతున్నాయని సీఎస్ సాయిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పీఎం ఈ బస్ సేవా ఫథకం పూర్తి స్థాయిలో వినియోగానికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు త్వరలోనే 750 విద్యుత్ బస్సులు రాబోతున్నాయన్నారు సీఎస్ సాయిప్రసాద్. ఈ విద్యుత్ బస్సులకు అవసరమైన ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కేంద్రం ఏపీకి పీఎం ఈ బస్ సేవా పథకం కింద 750 బస్సులు కేటాయించిందన్నారు.. వీటిని రాష్ట్రంలోని 11 నగరాల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని అధికారులకు సీఎస్ సూచించారు. ఈ బస్సుల్ని నడిపేందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు సీఎస్.

రాష్ట్రంలో విద్యుత్ బస్సులు అందుబాటులోకి వస్తే.. ఇంధన పొదుపుతో పాటుగా కాలుష్యం నియంత్రణలో ఉంటుందన్నారు. విద్యుత్ బస్సులకు కావాల్సిన మౌలిక వసతుల కోసం మొత్తం 12 డిపోల పరిధిలో 129.51 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు రవాణాశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు. ఈ నిధుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం భరిస్తున్నాయ్నారు. ఈ విద్యుత్ బస్సుల్ని విశాఖపట్నం, కాకినాడ,




రాజమహేంద్రవరం, విజయవాడ, అమరావతి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు నగరాల్లో ఈ-బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు ఆర్టీసీ అధికారులు. ఇప్పటికే తిరుపతిలో 100 విద్యుత్ బస్సులు ప్రవేశ పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే రాష్ట్రంలో 15 ఏళ్ల దాటిన బస్సులను పూర్తిగా తొలగించాలని సీఎస్ అధికారులకు సూచించారు.మరోవైపు ఆర్టీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారందరికి ఎస్‌బీఐ జనరల్ హెల్త్ ఇన్స్యూరెన్స్పథకం ప్రారంభమైంది. ఆర్టీసీ ఎండీ ఎన్.బాలసుబ్రమణ్యం బ్రోచర్, సర్క్యులర్‌ను ఆవిష్కరించారు. ఈ బీమా పథకం ద్వారా ఆకస్మికంగా అనారోగ్య పరిస్థితుల్లో ఉద్యోగులపై ఆర్థిక భారం పడకుండా, మెరుగైన చికిత్స పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు ఎండీ. దీనిలో కూడా రెండు పథకాలు (సాఫ్‌హైర్ క్లాసిక్ పాలసీ, సాఫ్‌హైర్ సూపర్ టాప్‌అప్ పాలసీ) ఉన్నాయన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు ఈ రెండింటిలో ఏదైనా ఎంపిక చేసుకోవచ్చు. ఆర్టీసీ ఉద్యోగి, భార్య/భర్త, వారి ఇద్దరు పిల్లలు వైద్యం పొందొచ్చు. ఈ పాలసీలో రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు కవరేజ్.. ఒకసారి చేరితే, ఉద్యోగ విరమణ తర్వాత కూడా కొనసాగించొచ్చు.

# ఇక పదవులే.. పదవులు

విజయవాడ, మార్చి 26,

రాజకీయం చేయాలంటే అవకాశాలు దక్కాలి. అవకాశాలు దక్కాలంటే రాజకీయం చేయాలి. అయితే ఉన్న పదవుల తక్కువ.. నేతలు ఎక్కువ అన్నట్టు పరిస్థితి ఉండేది. అయితే ఆంధ్రప్రదేశ్లో నియోజకవర్గాల పునర్విభజనతో కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీల సీట్లు మాత్రమే కాదు వందలాది పదవులు పుట్టుకొస్తాయి. వందలాదిమంది కొత్త ముఖాలు రాజకీయాల వైపు వస్తాయి. ఆర్థికంగా ఉన్నవారు.. పారిశ్రామికవేత్తలు ఇలా అందరూ రాజకీయాల వైపు రావడం ఖాయం. ఎందుకంటే గత 20 ఏళ్లుగా అదే జరుగుతోంది. ఇప్పుడు ఈ పదవుల పెంపుతో సైతం అదే జరగనుంది.ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. పునర్విభజనతో మరో 80 సీట్లు పెరుగుతాయి. పార్లమెంట్ స్థానాలు 25 ఉన్నాయి. మరో 13 వరకు పెరగనున్నాయి. అయితే ఇప్పటివరకు ఎమ్మెల్సీలు ఏపీ నుంచి 52 మంది దాకా ఉండేవారు. వాటి సంఖ్య మరో 25 పెరగనున్నాయన్నమాట. రాజ్యసభ సీట్లు 11 ఉండేవి. అవి ఐదు నుంచి 6 వరకు పెరుగుతాయి. అయితే కేవలం నియోజకవర్గాల పునర్విభజన మాత్రమే కాదు. మున్సిపాలిటీలతో పాటు మండలాలు, పంచాయితీలు కూడా పెరుగుతాయి. అంటే టోటల్ గా వందలాది పదవులు లభించనున్నాయి కొత్తవారికి. అయితే ఇది కొత్తగా ఆశావహులకు చక్కటి అవకాశం కూడా.గత రెండు దశాబ్దాలుగా రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. అప్పట్లో పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా చాలామంది నేతలు పార్టీల్లో చేరేవారు. పార్టీల్లో సేవలు అందించేవారు. వారి సేవలను గుర్తించి పదవులు ఇచ్చేవారు. ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు. ఆర్థికంగా బలమైన వారికి అవకాశాలు దక్కుతున్నాయి. పార్టీ కోసం పని చేసే వారికి చాలా తక్కువ అవకాశాలు లభిస్తున్నాయి. రాజకీయం డబ్బుమయంగా మారడంతో నిజమైన రాజకీయాలు చేసే వారు కూడా పక్కకు తప్పుకుంటున్నారు.

కేవలం డబ్బుతో రాజకీయం చేసిన వారు కూడా ఉన్నారు. అయితే ఇప్పుడు ఏపీలో పదవులు పెరగడంతో కొత్తవారికి అవకాశం కలుగుతుంది. చాలామంది నేతలు ఇప్పటినుంచే తమను తాము ప్రమోట్ చేసుకుంటున్నారు. నియోజకవర్గస్థాయి నేతలుగా మారుతున్నారు. పునర్విభజనతో పెరగనున్న పదవులతో కొత్తవారికి చాలా అవకాశాలు పుష్కలం.. అయితే అందులో సద్వినియోగం చేసుకునేది కొందరే. ఎందుకంటే అందరికీ అవకాశాలు రావు కూడా. అయితే అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మాత్రం రాజకీయాల్లో రాణించడం చాలా సులువు. అయితే ఇప్పటివరకు రాజకీయాల్లో రాణించిన వారు ఒక ఎత్తు అయితే.. పునర్విభజనతో మరికొంతమంది తెరపైకి వచ్చే ఛాన్స్ మాత్రం కనిపిస్తోంది.


# చందనోత్సవ ఏర్పాట్లు సిద్ధం ..

విశాఖపట్టణం, మార్చి 26,

సింహాచలం లక్ష్మీనృసింహ స్వామి చందనోత్సవం ఏప్రిల్ 20న జరగనుంది.. ఆలయంలో ఏర్పాట్లపై ముందుగానే ప్రభుత్వం దృష్టిపెట్టింది. విశాఖపట్నం జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చందనోత్సవం ఏర్పాట్లపై ఎమ్మెల్యేలు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి సమీక్ష చేశారు. గత అనుభవాల దృష్ట్యా ఈసారి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు మంత్రి స్వామి. చందనోత్సవంలో సాధారణ భక్తులకు పెద్దపీట వేయాలన్నారు. అన్నిశాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ 17నాటికి చందనోత్సవం టికెట్ల జారీ ప్రక్రియను పూర్తి చేయాలని.. వాహన పాసులు, డ్యూటీ పాసుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చందనోత్సవానికి సంబంధించి దర్శనాల టికెట్ల విషయంలో ఎలాంటి గందరగోళం లేకుండా చూడాలని ఎమ్మెల్యేలు కోరారు. గతేడాది చందనోత్సవానికి సంబంధించి రాత్రి 11 గంటల వరకు భక్తులకు టికెట్లు ఇవ్వలేదన్నారు. ఈసారి మూడు రోజులు ముందుగా జారీ చేయాలని.. టికెట్ల లెక్క పక్కాగా ఉండాలన్నారు. కలెక్టర్, ఈవోల చేతుల మీదుగా టికెట్లు జారీ చేస్తే బావుంటుందని సూచించారు. అలాగే టికెట్లపై క్యూఆర్ కోడ్, స్లాట్ వివరాలు ఉండేలా చూడాలని కోరారు.చందనోత్సవం రోజు దర్శనాల కోసం వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు కలెక్టర్ హరేంధిరప్రసాద్. రూ.300, రూ.1000, రూ.1500 దర్శన టికెట్లు ఉన్న భక్తులకు విడివిడిగా క్యూ లైన్లు ఉంటాయన్నారు. వీరిలో రూ.1500 టికెట్ ఉన్న భక్తులు మాత్రం భోగమండపం నుంచి స్వామిని దర్శించుకోవచ్చన్నారు. చందనోత్సవం రోజు అప్పన్నకు ముందుగా సుప్రభాత సేవ నిర్వహిస్తారని.. అనంతరం వ్యవస్థాపక ధర్మకర్తలకు తొలి దర్శనం ఉంటుందన్నారు.ఏపీ ప్రభుత్వం, టీటీడీ తరఫున అప్పన్నకు పట్టువస్త్రాలు సమర్పిస్తారని.. వేకువజామున 4.30 గంటల నుంచి వీఐపీ దర్శనాలకు అనుమతిస్తామన్నారు. అంతరాలయ దర్శనాలు కూడా ఉండవని వివరించారు. చందనోత్సవం కోసం వచ్చే భక్తుల కోసం కొండ దిగువన 50 ఆర్టీసీ బస్సుల్ని అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. చందనోత్సవం కోసం అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటామని విశాఖపట్నం సీపీ శంఖబ్రతబాగ్చీ వివరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్నారు. చందనోత్సవానికి వచ్చే చిన్నారులకు ట్యాగ్‌లు అమలు చేస్తామన్నారు.

# మూడు నెలలు మాడు పగిలే ఎండలు

విజయవాడ, మార్చి 26,
అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. సమ్మర్ సుర్రు మంటోంది. తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోయాయి. స్టార్టింగ్ లోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే.. ముందు ముందు మరెలా ఉంటుందో అనే భయం ప్రజలకు కంటి మీద కనుకు లేకుండా చేస్తోందిఈ క్రమంలో ఏపీలో ఎండలకు సంబంధించి ప్రజలను అప్రమత్తం చేసింది ప్రభుత్వం. రానున్న మూడు నెలలు రాష్ట్రంలో తీవ్ర ఎండలు, వడగాల్పుల హెచ్చరిక జారీ చేసింది. ఈ హాట్ సమ్మర్ లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే 40-42డీఅ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని.. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్, జలవనరుల శాఖలకు సమన్వయ ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో పశువులకు నీటి తొట్టెలు నింపాలని ఆదేశించారు.కూలీలు ఉదయం 11లోపు పనులు ముగించాలని సూచించారు. పని స్థలాల్లో తాగునీరు, మజ్జిగ, టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ తప్పనిసరి చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, సౌకర్యాలు కల్పించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కోకు ఆదేశాలు ఇచ్చారు. హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026 అమలు చేయాలన్నారు. స్టేట్, జిల్లా, డివిజన్ స్థాయిలో నోడల్ అధికారులను నియమించనున్నారు. ఎండల




తీవ్రతపై ముందస్తు అలర్ట్ లు ఇవ్వాలని ఆర్టీజీఎస్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఎండల తీవ్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బయటకు రావొద్దని సూచించారు. వడదెబ్బ ప్రమాదంపై వైద్యులు హెచ్చరికలు జారీ చేశారు. శరీర ఉష్ణోగ్రత పెరిగి ప్రాణాపాయం కలగొచ్చన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో గరిష్టంగా 42.6డీఅ ఉష్ణోగ్రత నమోదైంది. మార్చి నుంచి మే మధ్య వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని అంచనా వేశారు

# కనిపించని సమన్వయం

విశాఖపట్టణం, మార్చి 26,
తెలుగుదేశం పార్టీ ఈసారి కూడా సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లను ఖరారు చేయనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలు 263కు పెరుగుతుండటంతో కనీసం రెండు వందల స్థానాలకు కాస్త అటు ఇటుగా టీడీపీ పోటీ చేసే అవకాశముంది. అయితే ప్రస్తుతమున్న అనుభవంతో ఈసారి మాత్రం పార్టీ విధేయులకు పట్టం కట్టాలని యోచిస్తున్నారని తెలిసింది. గత ఎన్నికల్లో యువకులు, సామాజికవర్గంతో పాటు, వారి ఆర్థిక స్థితిని చూసి టిక్కెట్లను కేటాయించారు. అయితే అది చాలా వికటించింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు 2024 ఎన్నికల్లో గెలిచి గాడి తప్పుతున్నారు.వేసిన అంచనాలకు వారి పనితీరుకు మధ్య పొంతన లేకుండా పోయింది. సీనియర్ నేతలను పక్కన పెట్టి కొంత తప్పు చేశామని ఇప్పుడు పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడింది. కొత్తగా వచ్చిన నేతలకు పార్టీ పట్ల కమిట్ మెంట్ లేకపోవడంతో పాటు క్యాడర్ ను దగ్గరకు తీసుకోకపోవడంతో పాటు తమ వ్యాపారాల పైనే ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు స్పష్టంగా తమకు అందుతున్న వివిధ సంస్థలు, నిఘా నివేదికల ద్వారా అందుతున్నాయి.ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోవాలని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. అయినా చాలా మందిలో మార్పు రావడం లేదు.తాము మొదటి సారి గెలిచి మోనార్క్ లమని భావిస్తూ నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేరవేయడం లేదన్నది నిర్ధారణ అయింది. అందుకే ఈ సారి ట్రాక్ రికార్డు చూసిన తర్వాత



మాత్రమే టిక్కెట్ ఇవ్వాలని చంద్రబాబు, లోకేశ్ లు దాదాపుగా నిర్ణయించినట్లు సమాచారం. నియోజకవర్గాలు ఎక్కువగా ఉన్నందున ఎక్కువ స్థానాలను గెలుచుకోవాల్సిన అవసరం ఏర్పడటంతో ఈసారి అభ్యర్థుల ఎంపికలో దిద్దుబాటు చర్యలతో పాటు సీనియర్ నేతలకుకూడా అవకాశాలు కల్పించడంపై నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. మరి ఎన్నికల నాటికి అందే నివేదికలను బట్టి నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు.

# కేరళ అసెంబ్లీ ఎన్నికలపై ఇరాన్ యుద్ధం ప్రభావం...

తిరువనంతపురం మార్చి 26, (
పశ్చిమాసియాలో గత నెల 28న మొదలైన యుద్ధం.. యావత్తు ప్రపంచాన్ని అల్లకల్లోలంగా మార్చేస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, ఇరాన్ ప్రతీకార చర్యలతో పశ్చిమాసియా రగలిపోతుంది. ఈ యుద్ధం కారణంగా చమురు ధరలు పైపైకి వెళ్తున్నాయి. ఇక, మన దేశంలోని ఎన్నికలపై కూడా ఈ యుద్ధ ప్రభావం పడుతోంది. ముఖ్యంగా గల్ఫ్ దేశాల నుంచి కేరళకు వచ్చే వారి సంఖ్య తగ్గిపోనుంది. పశ్చిమ్ బెంగాల్, తమిళనాడు, కేరళ సహా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే నెలలో పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే.దాదాపు నెల రోజులుగా ఇజ్రాయెల్- అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతోన్న యుద్ధం ప్రపంచ ఇంధన మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. అయితే, ఈ సంఘర్షణ వచ్చె నెల భారత్‌లో జరగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల పైనా ప్రభావం చూపనుంది. ముఖ్యంగా కేరళ అసెంబ్లీ ఎన్నికలపై దీని ఎఫెక్ట్ భారీగా పడే అవకాశం ఉంది. ఇది మొత్తం ఫలితాన్నే ఇది ప్రభావితం చేయకపోయినా... కొన్నిచోట్ల గెలుపోటములను నిర్దేశించొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమతున్నాయి. మొత్తం 140 స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 9న ఒకే దశలో ఎన్నికల పోలింగ్ జరగనుంది.గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లే భారతీయుల్లో కేరళ వాసులే అధికం. కేరళ మైగ్రేషన్ సర్వే గణాంకాల ప్రకారం.. పశ్చిమాసియాలో దాదాపు 22 లక్షలు మంది కేరళీయలు ఉన్నారు. వీరంతా ఎన్నికల సమయంలో ఓటు వేయడానికి సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ సహా గల్ఫ్




దేశాల నుంచి సొంత రాష్ట్రానికి వస్తుంటారు. కొన్ని ప్రవాసీ గ్రూపులు వీరి కోసం ఛార్టర్డ్ విమానాలు నడుపుతుంటాయి. ప్రస్తుతం కేరళ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈస్టర్, ఇతర పండగలు ఉండటంతో అక్కడ నుంచి వచ్చేవారి సంఖ్య భారీగా ఉంటుందని భావించారు.కానీ, యుద్ధం కారణంగా వారు స్వదేశానికి వచ్చేందుకు అనుకూలమైన పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పటి వరకూ వేలల్లోనే కేరళకు చేరుకున్నట్టు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈసారి గల్ఫ్ దేశాల నుంచి ఓటేయడానికి వచ్చేవారి సంఖ్య సగానికిపైగా తగ్గొచ్చని అంచనా వేస్తున్నారు. యూఏఈ కేరళ ముస్లిం కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు పుథుర్ రెహమాన్ మాట్లాడుతూ.. "ఎన్నికలప్పుడు మేము యూఏఈ నుంచి 8 చార్టర్డ్ విమానాలు ఏర్పాటుచేసేవాళ్లం. కానీ ఈసారి అలాంటి పరిస్థితి లేదు" అని అన్నారు. యుద్ధంతో విమాన ప్రయాణాలను తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వేలాదిగా విమానాలు రద్దుకావడం, దుబాయ్, అబుధాబి, దోహా వంటి చోట్ల తాత్కాలికంగా విమానాశ్రయాలను మూసివేశాయి.దీని ప్రభావం నార్త్ కేరళలోని మలప్పురం, కొజికోడ్, కాసర్‌గడ్, పాలక్కాడ్, త్రిశూర్ జిల్లాల్లోని అసెంబ్లీ స్థానాల్లో ఉండనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమిలో కీలక పార్టీ అయిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్.. గల్ఫ్ దేశాల నుంచి ఓటర్లతో ఎక్కువ లబ్ధి పొందుతుంటుంది. దీనిపై ఐయూఎంఎల్ ప్రధాన కార్యదర్శి సయ్యిది మునావర్ అలీ సాహిబ్ థంగల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కోసం చాలా మంది వచ్చే అవకాశం తక్కువగా ఉందని, అయినా వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితిలో మార్పు రాకుంటే పోలింగ్ శాతం తగ్గుతుందని అన్నారు.యూఏఈలోనే కేరళ ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. యుద్ధం ఆగిపోయి సాధారణ పరిస్థితి నెలకున్నా విమాన ఛార్జీలు కూడా భారీగా పెరుగుతాయని కేఎంసీసీ యూఏఈ నేషనల్ కమిటీ జనరల్ సెక్రటెరీ అన్వర్ నాహా అన్నారు. ఇదిలా ఉండగా, మొత్తం పోలింగ్ శాతంపై ప్రవాసీ ఓటర్ల ప్రభావం స్వల్పంగానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. నార్త్ కేరళలోని నియోజకవర్గాల్లోనే ప్రవాసీ ఓటర్ల అధిక సంఖ్యంలో ఉన్నప్పటికీ ఇవన్నీ భారీ మెజార్టీతో గెలిచే స్థానాలేనని, దీని ప్రభావం పరిమితమేనని అంటున్నారు

## సెక్స్‌డ్ సెమెన్ టెక్నాలజీ..

# 90 శాతం ఆడ దూడలు పుట్టే ఛాన్స్

తిరువనంతపురం మార్చి 26,
సెక్స్‌డ్ సెమెన్ టెక్నాలజీ సాయంతో దేశీయ జాతులకు చెందిన ఎద్దులతో సహా అధిక జన్యు యోగ్యత కలిగిన వాటి నుంచి వీర్యం సేకరించి, కేవలం ఆడ దూడలను మాత్రమే ఉత్పత్తి చేసేలా టెక్నాలజీతో అభివృద్ధి చేస్తున్నారు. ఈ విధానం మన తెలుగు రాష్ట్రాల్లోనూ అమల్లో ఉంది. ఇందుకోసం ప్రభుత్వం పలు రాయితీలను కూడా అందజేస్తోంది. ఈ విధానంతో 10 శాతం పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ చేయాలని ఏపీ లక్ష్యంగా పెట్టుకుంది. 90% వరకు కచ్చితత్వంతో కేవలం ఆడ దూడలను మాత్రమే ఉత్పత్తి చేసే లింగ నిర్ధారణ చేసిన వీర్యం విధానం భారత్ తీసుకొచ్చింది. ఈ వీర్యంతో పాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, మగ దూడల జనాభాను కూడా పరిమితం చేసే అవకాశం ఉంది. భారత్‌లో తొలిసారిగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద స్థాపించిన కేంద్రాలు.. దేశీయ పశు జాతుల లింగ నిర్ధారణ చేసిన వీర్యాన్ని విజయవంతంగా ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ కేంద్రాలను గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్‌లలో ఉన్న ఐదు ప్రభుత్వ వీర్య కేంద్రాలలో ఏర్పాటు చేశారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ' సెక్స్‌డ్ సెమెన్ టెక్నాలజీ ' ప్రస్తుతం అందుబాటులో ఉంది. దీని ద్వారా 90% పైగా ఆడ దూడలు పుట్టే అవకాశం ఉంటుంది. ఇందుకోసం ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు పలు రాయితీలు అందిస్తున్నాయి. ఈ పద్ధతి ద్వారా రాష్ట్రంలో 10 శాతం పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ చేయాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ద్వారా ఈ పథకం అమలు చేస్తోంది. 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌లో భాగంగా ఈ సాంకేతికతను భారీగా ప్రోత్సహిస్తోంది. ఈ పథకం కింద రైతులకు 70% వరకు రాయితీ లభిస్తుంది. ప్రైవేట్ మార్కెట్‌లో ఒక డోస్ సుమారు రూ. 500 - రూ. 1,300 ఉండగా.. ప్రభుత్వ రాయితీతో రైతులకు కేవలం రూ. 150 కే అందుబాటులో ఉంది.రైతులు తమ పశువులను 'భారత్ పశుధన్' యాప్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఈ సౌకర్యాన్ని పొందవచ్చు. 2026 నాటికి రాష్ట్రంలోని 10% పాడి పశువులకు ఈ పద్ధతిలో కృత్రిమ గర్భధారణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.తెలంగాణలోనూ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద ఈ సాంకేతికత అందుబాటులో ఉంది. తెలంగాణలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 50%- 70% వరకు రాయితీపై సెక్స్‌డ్ సెమెన్ డోసులను అందిస్తున్నారు.
కరీంనగర్, కాసంపల్లి వంటి సెమెన్ స్టేషన్లను ఈ సాంకేతికతకు అనుగుణంగా ఆధునీకరించారు. ఈ సెమెన్ వాడటం వల్ల 90% ఆడ దూడలే పుడతాయని పశుసంవర్ధక శాఖ ధ్రువీకరించింది.పాడి రైతులకు ఉపయోగపడే పాడి పశువుల (ఆడ దూడల) సంఖ్య పెరుగుతుంది. అనవసరమైన మగ దూడల పోషణ భారం తగ్గుతుంది. అధిక దిగుబడినిచ్చే మేలుజాతి ఆవు/గేదె దూడలను త్వరగా పెంపొందించవచ్చు. గతంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారు. ఒక్కో డోస్ రూ. 1,500 పైనే ఉండేది. ఇప్పుడు మన దేశంలోనే తయారు చేస్తుండటం వల్ల ధరలు భారీగా తగ్గాయి.మీ పశువుకు సెక్స్‌డ్ సెమెన్ వేయాలని అనుకుంటే గ్రామంలోని పశువైద్యుడిని లేదా గోపాలమిత్రను సంప్రదించాలి. దీనికోసం పశువుకు సంబంధించిన ఆధార్ వివరాలు అవసరమవుతాయి.

# మార్కాపురం బస్సు ఘటనగ్భ్రాంతి వ్యక్తం చేసిన వైఎస్ జగన్

తాడేపల్లి మార్చి 26,మార్కాపురం జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంపై వైఎస్సార్సీపీ అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో టిప్పర్ , ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత విషాదకరమని వైయస్ జగన్ అన్నారు. ఈ దారుణ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ ప్రమాదం అత్యంత విషాదకరమైందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీపంలోని మెరుగైన ఆసుపత్రులకు తరలించి, ప్రత్యేక వైద్య బృందాలతో చికిత్స అందించాలన్నారు.ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మార్కాపురం సంఘటన కలచివేసింది

అమరావతి మార్చి 26
మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో రోడ్డుప్రమాదం పై ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరికొద్ది సేపటికి స్వస్థలాలకు చేరుకోవాల్సిన ప్రయాణీకులు సజీవ దహనం కావడం మాటలకు అందని విషాదం క్షత గాత్రులకు సహకారం అందించాలని ప్రకాశం జిల్లా బిజెపి నేత లకు ఆదేశించాం. ట్రావెల్ బస్సులో ప్రయాణీకులు సజీవ దహనం అయిన ఈ సంఘటన కలచివేసింది మృతుల లో మహిళలు చిన్నారులు ఉన్నారు వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి క్షత గాత్రులకుమెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

# ప్రమాద స్థలిలో ఎమ్మెల్యే కందుల పర్యవేక్షణ

మార్కాపురం మార్చి 26
మార్కాపురంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం గురించి తెలిసిన వెంటనే, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. అనంతరం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. సీఎం చంద్రబాబు గారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, బాధితులకు సహాయం అందిస్తున్నారు

# మేడారం గద్దెల రాళ్లు పడి పూజారి కుమారుడికి గాయాలు

ములుగు మార్చి 26
మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఆడుకుంటున్న చిన్నారికి గాయాలయ్యాయి. ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఆడుకుంటున్న చిన్నారిపై ఇటీవల నిర్మించిన రాళ్లు పడి తీవ్ర గాయాలు అయ్యాయి.

# దీదీ దిమ్మ తిరిగే ప్లాన్ వేసిన బీజేపీ..!



కోల్ కత్తా, మార్చి 26,
ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అన్నింటికన్నా కీలకమైనది పశ్చిమబెంగాల్. ఇక్కడ 15 ఏళ్లుగా తృణమూల్ పాలన కొనసాగుతోంది. నాలుగోసారి ఎన్నిక కావడానికి మమత సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈసారి పాగా వేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. గత ఎన్నికల్లో మమత ఓడిపోతుందని ఎగ్జిట్‌పోల్స్ తెలిపాయి. కానీ మమత హ్యాట్రిక్ కొట్టారు. ఈసారి ఏడు అంశాలు ఎన్నికలను ప్రభావితం చేయబోతున్నాయి. 2021లో టీఎంసీకి 213 సీట్లు, బీజేపీకి 77 సీట్లతో రెండో స్థానం సాధించింది. అయితే ఈ ఎన్నిల్లో మమతా బెనర్జీకి ఏడు సవాళ్లు ఎదురవుతున్నాయి.ఎన్నికల సంఘం 1.5 లక్షల మంది భద్రతా సిబ్బందిని రంగంలోకి దించి గుండా రిగ్గింగ్‌ను అరికట్టుతోంది. గతంలో టీఎంసీకి అనుకూలంగా ఉన్న సీఎస్, డీజీపీ, పోలీస్ అధికారులను బదిలీ చేసి అధికారాలను పరిమితం చేసింది. ఇది టీఏసీకి పెద్ద దెబ్బగా మారుతోంది.గేటెడ్ కమ్యూనిటీల్లో బూత్‌లు ఏర్పాటు చేయడంతో ఓటర్లు బెదిరింపు భయం లేకుండా ఓటు వేయగలరు, గుండా ప్రభావం తగ్గుతుంది. ప్రతి బూత్‌లో లైవ్ టెలికాస్ట్‌తో దొంగ ఓట్లు, గొడవలను ర??ల్ టైమ్‌లో పర్యవేక్షించి రీపోలింగ్‌కు అవకాశం ఏర్పడుతోంది. ఓటింగ్ శాతం 80% పైకి ఎక్కే అవకాశం ఉంది.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్)తో 68 లక్షల పేర్లు తొలగించారు ? బంగ్లాదేశ్ వలసులు, డూప్లికెట్లు, మర్మల్ ఓటర్లు, స్థానికంగా లేని వారిని గుర్తించి రద్దు చేశారు. 2021లో టీఎంసీకి 2.80 కోట్ల ఓట్లు, బీజేపీకి 2.29 కోట్లు (తేడా 60 లక్షలు), ఈ మార్పు టీఎంసీ లీడ్‌ను 5 నుంచి 10 శాతం తగ్గించవచ్చు. ముస్లిం ప్రాంతాల్లో తొలగింపులు ఎక్కువగా టీఎంసీని దెబ్బతీసే అవకాశం ఉంది.ముస్లిం ఓటర్లు 100+ సీట్లలో కీలకం, 2021లో 90 సీట్లు టీఎంసీకి వచ్చాయి.

కొత్తగా ఎంఐఎం, ఏజేయూపీ, మరో ముస్లి పార్టీ జట్టు కట్టాయి. దీంతో మమతవైపు ఉన్న ముస్లిం ఓటర్లు చీలిపోయే అవకాశం ఉంది. సర్ తొలగింపులు మరింత ప్రభావితం చేస్తాయి.

టీఎంసీ 30 శాతానికిపైగా మైనారిటీ ఓట్లు కోల్పోతే 20?25 సీట్లు పోతాయి.బీజేపీ 'మిషన్ బెంగాల్'లో అర్బన్, మధ్యతరగతి బెంగాలీలు, ప్రెసిడెన్సీ ఏరియాపై ఫోకస్ పెట్టింది. సువేందు అధికారి అక్కడ పోటీతో మోదీ జనాదరణను ఉపయోగించాలని. టీఎంసీ 75 అభ్యర్థులను మార్చి టికెట్లు సర్దుబాటు చేసింది, వెల్ఫేర్ స్కీమ్‌లు (లక్ష్మీ బిమా)పై ఆధారపడుతోంది. బీజేపీ అంతర్గత కలహాలు, వర్గపోరాటాలు (19.9% సర్వే రెస్పాండెంట్లు) సవాలుగా ఉన్నాయి.

# వారిపై వేటు తప్పదు...

విజయవాడ, మార్చి 26,తెలుగుదేశం పార్టీ ఈసారి కూడా సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లను ఖరారు చేయనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలు 263కు పెరుగుతుండటంతో కనీసం రెండు వందల స్థానాలకు కాస్త అటు ఇటుగా టీడీపీ పోటీ చేసే అవకాశముంది. అయితే ప్రస్తుతమున్న అనుభవంతో ఈసారి మాత్రం పార్టీ విధేయులకు పట్టం కట్టాలని యోచిస్తున్నారని తెలిసింది. గత ఎన్నికల్లో యువకులు, సామాజికవర్గంతో పాటు, వారి ఆర్థిక స్థితిని చూసి టిక్కెట్లను కేటాయించారు. అయితే అది చాలా వికటించింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు 2024 ఎన్నికల్లో గెలిచి గాడి తప్పుతున్నారు.తాము వేసిన అంచనాలకు వారి పనితీరుకు మధ్య పొంతన లేకుండా పోయింది. సీనియర్ నేతలను పక్కన పెట్టి కొంత తప్పు చేశామని ఇప్పుడు పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడింది. కొత్తగా వచ్చిన నేతలకు పార్టీ పట్ల కమిట్ మెంట్ లేకపోవడంతో పాటు క్యాడర్ ను దగ్గరకు తీసుకోకపోవడంతో పాటు తమ వ్యాపారాల పైనే ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు స్పష్టంగా తమకు అందుతున్న వివిధ సంస్థలు, నిఘా నివేదికల ద్వారా అందుతున్నాయి.ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోవాలని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. అయినా చాలా మందిలో మార్పు రావడం లేదు.తాము మొదటి సారి గెలిచి మోనార్క్ లమని భావిస్తూ నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేరవేయడం లేదన్నది నిర్ధారణ అయింది.

అందుకే ఈ సారి ట్రాక్ రికార్డు చూసిన తర్వాత మాత్రమే టిక్కెట్ ఇవ్వాలని చంద్రబాబు, లోకేశ్ లు దాదాపుగా నిర్ణయించినట్లు సమాచారం. నియోజకవర్గాలు ఎక్కువగా ఉన్నందున ఎక్కువ స్థానాలను గెలుచుకోవాల్సిన అవసరం ఏర్పడటంతో ఈసారి అభ్యర్థుల ఎంపికలో దిద్దుబాటు చర్యలతో పాటు సీనియర్ నేతలకుకూడా అవకాశాలు కల్పించడంపై నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. మరి ఎన్నికల నాటికి అందే నివేదికలను బట్టి నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు.

# ప్రాణం తీస్తున్న వేగం

హైదరాబాద్, మార్చి 26, ( విశాలమైన రోడ్డు.. ఏమాత్రం గతుకులు ఉండవు. వేగంగా దూసుకుపోవచ్చు. ధ్వని వేగంతో సమానంగా వాహనాన్ని నడపవచ్చు. అందువల్లే చాలామంది బాహ్య వలయ రహదారి మీద ప్రయాణించడాన్ని ఆనందిస్తుంటారు. ఔటర్ కేవలం రోడ్డు మాదిరిగానే కాకుండా.. చుట్టూ వృక్షాలు.. పూల మొక్కలతో కనువిందు చేస్తూ ఉంటుంది. అందువల్లే ఆ ప్రకృతిని చూస్తూ చాలామంది వేగంతో వెళ్తూ ఉంటారు.ఔటర్ రింగ్ రోడ్డు మీద స్పీడోమీటర్లు ఉన్నప్పటికీ చాలామంది వేగాన్ని ఆస్వాదిస్తూ ముందుకు వెళు ంటారు. అందువల్ల ట్రాఫిక్ చలాన్లకు గురవుతూ ఉంటారు. ఆ మధ్య మహేష్ బాబు ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగంతో వెళ్లడంతో.. చలాన్ నమోదయింది. దీనిని బట్టి ఔటర్ రింగ్ రోడ్డు మీద సెలబ్రిటీలు.. ప్రజా ప్రతినిధులు ఏ స్థాయిలో ప్రయాణం సాగిస్తుంటారో అర్థం చేసుకోవచ్చు.ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్సీ అజహారుద్దీన్ కుమారుడు తన విలాసవంతమైన బైక్ మీద అవుటర్ రింగ్ రోడ్డు మీద ప్రయాణించాడు. మితిమీరిన వేగంతో ప్రయాణించడంతో ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదంలో అతడు దుర్మరణం చెందాడు. అప్పట్లో సినీ హీరో రాజశేఖర్ కారు కూడా ప్రమాదానికి గురైంది. దాని కారణం కూడా మితిమీరిన వేగమని తెలుస్తోంది. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఎమ్మెల్యేగా ఉన్న ఆమె ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగంతో వెళ్లడంతో.. ప్రమాదం జరిగింది. అప్రమాదంలో లాస్య నందిత చనిపోయింది.ఇప్పుడు దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ఔటర్ రింగ్ రోడ్డు మీద ప్రయాణిస్తుండగా.. వారి వాహనం ప్రమాదానికి గురైంది. ఆగి ఉన్న డీసీఎంను ఢీకొట్టడంతో వారి ప్రయాణిస్తున్న కారు ధ్వంసం అయింది. మాగంటి గోపీనాథ్ ఇద్దరు కుమార్తెల్లో పెద్ద కుమార్తె అక్షర తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం ఆమె అత్యంత విషమ పరిస్థితిని ఎదుర్కొంటున్నది. గచ్చిబౌలి లోని ఏఐజి ఆసుపత్రిలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు.. ఔటర్ రింగ్ రోడ్డు మీద ప్రజాప్రతినిధులు ఇలా వరుసగా గాయపడడం లేదా మృతి చెందడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్న తీరుగ్రాఋంతి కలిగిస్తోంది.

# ఏప్రిల్ 1 నుంచి మూత పడనున్నచికెన్ షాపులు

హైదరాబాద్, మార్చి 26, ఇది మాంసం ప్రియులకు బ్యాడ్‌న్యూస్. ఎందుకంటే వచ్చే నెల 1 నుంచి రాష్ట్రంలో చికెన్ షాపులు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే కమిషన్, మార్జిన్ భారీగా తగ్గించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్.. ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఏప్రిల్ 1 నుంచి తెలంగాణ వ్యాప్తంగా చికెన్ షాప్‌లు మూతపడనున్నాయి. దీనిపై పౌల్ట్రీ కంపెనీలు ఇప్పుడు ఏ విధంగా స్పందిస్తాయి అనేది తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.ప్రస్తుతం రాష్ట్రంలో చికెన్ ధరలు మండిపోతున్నాయి. కిలో చికెన్ ఏకంగా రూ.320 నుంచి రూ.370 వరకు విక్రయిస్తున్నారు. వేసవి కాలంలో కోళ్లు చనిపోవడం, ఇతర కారణాలతో చికెన్ ధరలు భారీగా పెరిగాయి. అదే సమయంలో కోడి గుడ్ల ధరలు మాత్రం భారీగా పడిపోయాయి. కొన్ని రోజుల క్రితం ఒక్క కోడి గుడ్డు రూ.8 వరకు అమ్మగా.. ఇప్పుడు వాటి ధరలు రూ.5కు దిగి వచ్చాయి. కానీ కోడి మాంసం ధరలు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయి. అయినా ఆదివారం వచ్చిందంటే చాలు.. ప్రతీ ఇంట్లో మాంసం తప్పకుండా ఉండాల్సిందే. అయితే మటన్ ధరలు ఏకంగా రూ.1000 ఉండటంతో.. సామాన్యులు చికెన్‌తో అడ్జస్ట్ అవుతున్నారు. కానీ ఇప్పుడు చికెన్ ధరలు కూడా పెరిగిపోవడంతో ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ తాజాగా మరో పిడుగు లాంటి నిర్ణయం తీసుకుంది. చికెన్ దుకాణాలకు ఇచ్చే మార్జిన్, కమిషన్‌ను పౌల్ట్రీ కంపెనీలు భారీగా తగ్గించడంతో వారు గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే పౌల్ట్రీ కంపెనీల నిర్ణయంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్‌లను మూసివేయాలని నిర్ణయించారు.

ఈ క్రమంలోనే ఏప్రిల్ 1వ తేదీ నుంచి తెలంగాణలో చికెన్ షాపులను బంద్ చేయాలని నిర్ణయించారు.ఏప్రిల్ 1 నుంచి చికెన్ దుకాణాలు బంద్ చేయడానికి సంబంధించి ఇప్పటికే హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పౌల్ట్రీ కంపెనీలు ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాల కారణంగా చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మార్జిన్, కమిషన్ పెంచే వరకు తాము చేస్తున్న పోరాటాన్ని ఆపేది లేదని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చికెన్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ.. అమ్మకం దారులకు వచ్చే లాభాలు మాత్రం భారీగా తగ్గిపోయాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. వేసవి కాలం, ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు.. ఆ భారం అంతా తమపైనే పడుతోందని చికెన్ షాప్ యజమానులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పౌల్ట్రీ కంపెనీలు వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు. లేకపోతే తాము చేస్తున్న నిరసనను కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు తీవ్రంగా హెచ్చరించారు

## కేసీఆర్, జగన్ ఫ్రెండ్ షిప్...

# గులాబీ గూటికి జీవన్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 26,
తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పు వెలువరించినా.. ఈ వ్యవహారం మళ్లీ హైకోర్టుకు ఎక్కింది. స్పీకర్ నిర్ణయాన్ని రద్దు చేయాలంటూ.. పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా ఆ పిటిషన్లను స్వీకరించిన తెలంగాణ హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని.. తాజాగా ఏడుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చింది. ఇక ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు ఇవ్వడం గమనార్హం.తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి రావడం లేదు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. తన నిర్ణయాన్ని ఇటీవలె వెలువరించారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంటూ.. వారిపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లను అన్నింటినీ కొట్టిపారేశారు. అయితే ఈ వ్యవహారం అంతటితో ఆగడం లేదు. స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. మళ్లీ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.ఈ క్రమంలోనే పిటిషనర్లు చేసిన వాదనలను విన్న తెలంగాణ హైకోర్టు.. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తాజాగా నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు కూడా నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తాజాగా కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావులపై పిటిషన్‌లు దాఖలు అయ్యాయి.ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చింది. ఈ పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో పూర్తి అయిపోయింది అనుకున్న తెలంగాణ పార్టీ ఫిరాయింపుల కేసు మళ్లీ మొదటికి వచ్చింది.మరోవైపు.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు ఇటీవలె హైకోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు నోటీసులు ఇచ్చింది. దానం నాగేందర్.. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయినట్లు తెలిపారు. అయినప్పటికీ దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టేశారని.. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టేయాలని తన పిటిషన్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు.

# సౌత్ రాష్ట్రాల మధ్య సమన్వయం సాధ్యమేనా

హైదరాబాద్, మార్చి 26,
నియోజకవర్గాల పునర్విభజన , సీట్ల పెంపు అంశం ఇప్పుడు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో పెను సంచలనానికి కేంద్ర బిందువుగా మారింది. జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్యను పెంచితే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా వినిపిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని పిలుపునివ్వడం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. అయితే, ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఇంకా అధికారికంగా ఎటువంటి స్పష్టమైన పాలసీని ప్రకటించలేదు.కాంగ్రెస్ పార్టీకి ఇది కత్తి మీద సాము లాంటి వ్యవహారం. ఒకవేళ దక్షిణాదికి అన్యాయం జరుగుతోంది అని కాంగ్రెస్ గట్టిగా ఉద్యమిస్తే, అది ఉత్తరాది రాష్ట్రాల్లోని ఓటర్లను కించపరిచినట్లు అవుతుందనే భయం జాతీయ నాయకత్వంలో ఉంది. ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో జనాభా ఎక్కువగా ఉన్నందున అక్కడ సీట్లు భారీగా పెరుగుతాయి. ఆ రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కొంత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. జాతీయ పార్టీగా దేశమంతటా ఒకే విధానాన్ని అనుసరించాల్సి ఉండటంతో, అధిష్టానం ఆచితూచి వ్యవహరిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధోరణి చూస్తుంటే, ఆయన జాతీయ రాజకీయాల కంటే తెలంగాణ, దక్షిణాది ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నట్లు కనిపిస్తోంది. జాతీయ నాయకత్వం ఆలోచనలతో సంబంధం లేకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల సెంటిమెంటును పట్టుకోవడంలో ఆయన సిద్ధహస్తుడు. దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో నష్టం జరిగితే, అది నిధుల కేటాయింపు, రాజకీయ ప్రాతినిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే, పార్టీ లైన్ కంటే ప్రాంతీయ ప్రయోజనాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ. 50 శాతం సీట్లు పెంచాలనే ప్రతిపాదన అన్ని రాష్ట్రాలకూ వర్తిస్తుంది కాబట్టి, దీన్ని కేవలం ఒక ప్రాంతానికి అన్యాయంగా చూడలేమని కొందరు నిపుణులు వాదిస్తున్నారు. అయితే, దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇవ్వడం అనేది మంచి పని చేసిన వారికి శిక్ష వేయడమే అనే వాదనలోనూ పస ఉంది.

ఈ క్లిష్టమైన సమస్యను నిపుణులు, మేధావులు లోతుగా విశ్లేషించాల్సిన అవసరం కనిపిస్తోంది.దేశవ్యాప్త ప్రభావం చూపే ఇటువంటి సున్నితమైన అంశాలపై ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా ఉద్యమానికి పిలుపునివ్వడం సామాన్యమైన విషయం కాదు. ఇది భవిష్యత్తులో కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై, అలాగే కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై ప్రభావం చూపవచ్చు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ బలంగా ఉన్న తరుణంలో, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీజేపీ తనకు అనుకూలంగా మలుచుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ ఉత్తరాదిని వ్యతిరేకిస్తోంది అనే ముద్ర పడకుండా కాంగ్రెస్ అధిష్టానం ఎలా మేనేజ్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. డీలిమిటేషన్ అంశం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను లేదా భిన్నమైన ఆలోచనా ధోరణులను బయటపెట్టింది. రేవంత్ రెడ్డి తనదైన శైలిలో దక్షిణాది సెంటిమెంటును రగిలిస్తుంటే, జాతీయ నాయకత్వం మాత్రం ఆచితూచి అడుగులు వేస్తోంది.

# హైదరాబాద్‌లో కల్తీల మయం

హైదరాబాద్ ప్రజలు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ మాఫీయా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. బుధవారం నగరం అంతటా నిర్వహించిన వరుస దాడుల్లో కుళ్లిన కోడిగుడ్లు, నిషేధిత రసాయనాలు వాడుతున్న బేకరీ కేంద్రాలు, అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ యూనిట్లను సీజ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మందిని అరెస్టు చేసి, భారీ మొత్తంలో కల్తీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

కల్తీ మాఫియా ఆగడాలు- అసలేం జరిగింది?

హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో ప్రాణాంతక రసాయనాలను ఉపయోగిస్తూ ఆహార పదార్థాలను తయారు చేస్తున్న కేంద్రాలపై సిటీ టాస్క్ ఫోర్స్, ఫుడ్ అడల్టరేషన్ విభాగం అధికారులు మెరుపుదాడులు చేశారు. ఈ దాడుల్లో ప్రధానంగా చిన్న పిల్లలు ఇష్టంగా తినే బిస్కెట్లు, కేకులు మొదలు కొవి ప్రతి వంటింట్లో వాడే అల్లం వెల్లుల్లి పేస్ట్ వరకు అన్నీ కల్తీ అవుతున్నట్టు అధికారులు గుర్తించారు. కాటేదాన్, రాజేంద్రనగర్, బేగంబజార్, అత్తాపూర్ వంటి ప్రాంతాల్లో సాగుతున్న ఈ అక్రమ దందాను అరికట్టేందుకు పోలీసులు ఏక కాలంలో దాడులు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో లక్షల రూపాయల విలువలైన నిల్వలు, యంత్రాలు సీజ్ చేశారు.

కుళ్లిన కోడిగుడ్లుతో బేకరీ పదార్థాల తయారీ!

కాటేదాన్ పరిధిలోని ఇంద్ర సొసైటీలో ఉన్న మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీలో జరుగుతున్న తయారీ విధానం అధికారులను విస్మయానికి గురి చేసింది. ఇక్కడ చిన్న పిల్లలు తినే డోనట్సస్, కేకులు, బిస్కెట్ల తయారీలో పచ్చిగా కుళ్లిపోయిన కోడిగుడ్లను వాడుతున్నట్టు గుర్తించారు. ఈ కేంద్రంలో సూపర్‌వైజర్ అఫ్రిదీ అన్సారీ, మేనేజ్ యాసిన్, ఖత్రేషన్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి




ఈ కల్తీ వ్యాపారాన్ని నడుపుతున్నారు. వీరి వద్ద నుంచి కుళ్లిన కోడిగుడ్లు, పాడైపోయిన డోన్స్, కేకులు, డాల్డా, మిల్క్ పౌడర్, సోడియం బెంజోయెట్ , సోర్బిక్ యాసిడ్, పొటాషియం, సోర్బేట్, అమ్మోనియా సల్ఫేట్ వంటి ప్రమాదకర రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ రసాయనాలు మోతాదుకు మించి వాడటం వల్ల ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా పిల్లల నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని అధికారులు చెబుతున్నారు.

యాసిడ్లతో అల్లం వెల్లుల్లి పేస్ట్ కల్తీ

నిత్యం ఇంట్లో వాడే అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను కూడా ఓ బ్యాచ్ విషతుల్యం చేస్తున్నారు. రాజేంద్రనగర్, ఎంఎం పహాడీ ప్రాంతాల్లో డెక్కన్ ట్రేడర్స్ పేరుతో రెండు గోడౌన్లను నడుపుతున్న సోహెల్ చానియా, రహీమ్ చరానియా, అమిత్ చరానియాను పోలీసులు అరెస్టు చేశారు. వీరు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందాలనే ఉద్దేశంతో శాంటానిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సింథటిక్ ఫుడ్ కలర్లను వాడుతున్నారు. అల్లం, వెల్లుల్లి కంటే ఎక్కువగా వెల్లుల్లి పొట్టును కలిపి ఈగలు ముసురుతున్న అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో పేస్ట్ తయారు చేస్తున్నారు. సుమారు 70 క్వింటాళ్ల కల్తీ పేస్ట్‌ను, యాసిడ్ టిన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పేస్ట్‌ను నగరంలోని హోల్‌సేల్ దుకాణాలకు, క్యాటరింగ్ సర్వీస్‌లకు సరఫరా చేస్తున్నట్టు దర్యాప్తులో తేలింది.

బ్రాండెడ్ పేరుతో నాసిరకం కొబ్బరి పొడి

బేగం బజార్‌లో చేతక్ అనే ప్రముఖ బ్రాండ్ పేరుతో నాసిరకం కొబ్బరి పొడిని విక్రయిస్తున్న నకుల్ మరోటియా అనే వ్యక్తిని గోషామహాల్ పోలీసులు అరెస్టు చేశారు. అతను కర్నాటక నుంచి అత్యంత తక్కువ ధరకు లభించే నాణ్యత లేని కొబ్బరి పొడిని తెచ్చి, బ్రాండెడ్ కవర్లో ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నాడు. సుమారు 21 లక్షల విలువై 8,300కిలోల కొబ్బరి పొడిని పోలీసులు సీజ్ చేశారు.

నకిలీ ఐస్‌క్రీమ్ పార్లర్ల ఆగడాలు

అత్తాపూర్‌లో జైబోలేనాథ్ అనే పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండానే ఐస్‌క్రీమ్ పార్లర్‌ను నిర్వహిస్తున్న కేంద్రంపై కూడా అధికారులు దాడులు చేశారు. అసలైన కంపెనీ పేరును వాడకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బీసే రంగులు, తక్కువ నాణ్యత గల క్రీములో ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్నారు. అసలైన కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు చేయడంతో ఇద్దర్ని అరెస్టు చేశారు.

## మళ్లీ మొదటికొచ్చిన ఎమ్మెల్యేల ఫిరాయింపుల కథ

హైదరాబాద్, మార్చి 26, ( తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పు వెలువరించినా.. ఈ వ్యవహారం మళ్లీ హైకోర్టుకు ఎక్కింది. స్పీకర్ నిర్ణయాన్ని రద్దు చేయాలంటూ.. పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా ఆ పిటిషన్లను స్వీకరించిన తెలంగాణ హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని.. తాజాగా ఏడుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చింది. ఇక ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు ఇవ్వడం గమనార్హం.తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి రావడం లేదు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. తన నిర్ణయాన్ని ఇటీవలె వెలువరించారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంటూ.. వారిపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లను అన్నింటినీ కొట్టిపారేశారు.

అయితే ఈ వ్యవహారం అంతటితో ఆగడం లేదు. స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. మళ్లీ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పిటిషనర్లు చేసిన వాదనలను విన్న తెలంగాణ హైకోర్టు.. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు తాజాగా నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు కూడా నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

తాజాగా కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావులపై పిటిషన్‌లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చింది.

ఈ పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది.

దీంతో పూర్తి అయిపోయింది అనుకున్న తెలంగాణ పార్టీ ఫిరాయింపుల కేసు మళ్లీ మొదటికి వచ్చింది.మరోవైపు.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు ఇటీవలె హైకోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు నోటీసులు ఇచ్చింది. దానం నాగేందర్.. బీఆర్‌ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని..

ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయినట్లు తెలిపారు. అయినప్పటికీ దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టేశారని.. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టేయాలని తన పిటిషన్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు.

## ఇవాళే కవిత పార్టీ ప్రకటన



హైదరాబాద్, మార్చి 26,

కల్వకుంట్ల కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. శ్రీరామనవమి సందర్భంగా పార్టీకి సంబంధించి ఆమె ప్రకటన చేయనున్నారని సంబంధిత వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ పేరును ఇప్పటికే తెలంగాణ ప్రజా జాగృతి అని ప్రకటించగా.. ఆ రోజునే జెండా, అజెండా విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీ నమోదు కోసం.. ఈసీకి దరఖాస్తు చేసుకున్న కవిత.. త్వరలోనే దాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు.తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ అవతరించనుంది. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన కల్వకుంట్ల కవిత .. తెలంగాణ జాగృతి పేరుతో కొన్ని నెలలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొత్త పార్టీని పెట్టనున్నట్లు ఇప్పటికే స్వయంగా ప్రకటించిన కల్వకుంట్ల కవిత.. దానికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రకటించారు. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ వచ్చిన తర్వాత కూడా పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘానికి.. తమ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ నమోదు కోసం అప్లై చేసుకున్న కవిత.. ఈ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే త్వరలోనే పార్టీ ప్రకటన ఉంటుందని కవిత, ఆమె సన్నిహిత వర్గాలు చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీరామనవమి రోజున కల్వకుంట్ల కవిత కొత్త పార్టీని ప్రకటించనున్నట్లు తాజాగా సమాచారం అందుతోంది. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటలకు కల్వకుంట్ల కవిత.. తన కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించనున్నారని సంబంధిత వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. తన పార్టీకి తెలంగాణ ప్రజా జాగృతి అనే పేరును కవిత ఖరారు చేశారు. త్వరలోనే పార్టీ నమోదు ప్రక్రియ పూర్తి కానుండటంతో అధికారికంగా ప్రకటించాలని కవిత నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.మరోవైపు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ఇప్పటికే ఓ ఇంటర్వ్యూలో కవిత తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే.

## అమరావతి రాజధానిగా చట్టబద్ధత కోసమే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు:

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు?

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక అడుగు పడింది. ఈ నెల 28వ తేదీన (శనివారం) ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ప్రకటించారు. అమరావతిని రాజధానిగా గుర్తించాలనే అంశంపై ఇప్పటివరకు చట్టపరమైన స్పష్టత లేదని, ఈ లోటును భర్తీ చేసేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విజయవాడ-అమరావతి ప్రాంతమే రాష్ట్ర రాజధానిగా ఉండాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు స్పీకర్ వివరించారు.?కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతిని రాజధానిగా ఆమోదించిందని, అయితే పార్లమెంటులో బిల్లు పాస్ కావాల్సి ఉందని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీ వరకు పార్లమెంటు సమావేశాలు ఉన్నందున, రాష్ట్ర అసెంబ్లీ చేసే తీర్మానాన్ని వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టం చేయించేలా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం పూర్తయితే రాజధాని విషయంలో కొందరు చేస్తున్న విమర్శలకు శాశ్వతంగా తెరపడుతుందని స్పీకర్ స్పష్టం చేశారు. గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉత్తర్వుల మేరకు వెలగపూడిలోని అసెంబ్లీ హాల్‌లో ఈ ఆరో సెషన్ జరగనుంది.

## బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

హైదరాబాద్ మార్చి 26,

బీసీ సబ్ ప్లాన్ అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్ల కార్డ్స్ తో నిరసన కు దిగారు. ఈ నిరసన కార్యక్రమంలెఓ మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, ఎమ్మెల్యేలు పాల్గోన్నారు.

మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రతి వార్షిక బడ్జెట్ లో 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని చెప్పి మోసం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీ లను మోసం చేశారు. సిద్ధరామయ్యతో అబద్ధాలు చెప్పించి బీసీ ల ఓట్లు దండుకున్నారు. బీసీ సబ్ ప్లాన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాది 800 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని మోసం చేశారని ఆరో?పించారు. రెండో ఏడాది 11 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి , 3 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే టైం వచ్చింది. రాబోయే రోజుల్లో బీసీఅ లే కాంగ్రెస్ ప్రభుత్వంను బొంద పెడుతారు. లోకల్ బాడీ ఎలక్షన్ లో జనరల్ స్థానాల్లో బీసీ లు గెలిచారు, అది దేనికి సంకేతమో అర్థం చేసుకోవాలి. బీసీ విద్యార్థుల కోసం, ఃఅ గురుకులాలను పెద్ద ఎత్తున ఇచ్చిన ఘనత కేసీఆర్ ది. లింగయ్య యాదవ్ ను రాజ్యసభకు పంపించారు. అనేక మంది బీసీ నాయకులకు అత్యున్నత పదవులు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది. కుల వృత్తులను ప్రోత్సహించన ఘనత కేసీఆర్ ది. 9 షెడ్యూల్ లో చేర్చకుండా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మోసం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను బీసీ లు గమనిస్తూనే ఉన్నారు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టడం ఖాయయని అన్నారు.

## ఏ బంకు చూసినా కిటకిట

హైదరాబాద్ మార్చి 26,

నగరంలో పెట్రోల్ బంకులలో చాంతాడంత బారులు కనిపిస్తున్ననాయి. కొన్నిచోట్ల నో స్టాక్ బోర్డులు పెట్టారు. గురువారం ఉదయం నుంచే ప్రధాన పెట్రోల్ బంకుల్లో వాహనదారులు కిక్కిరిసిపోయారు. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో చమురు దిగుమతులపై వదంతులు షికార్లు చేస్తుండటంతో వాహనదారులు ట్యాంక్ ఫుల్ చేయించుకున్నారు. బాటిళ్లు, క్యాన్లలో అదనంగా నిల్వ చేసుకునేందుకు ఎగబడ్డారున్న

=====================

## మే 4న ఏపీ లాసెట్ పరీక్ష

3 సంవత్సరాల ఒఃః వారికి ఉదయం, 5 సంవత్సరాల ఒఃః వారికి, పిజి లా ఒఓఓ వారికి మధ్యాహ్నం పరీక్ష.లేట్ ఫీజుతో వచ్చే నెల 6 వరకు దరఖాస్తుకు అవకాశం.అమరావతి: రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో న్యాయవిద్యలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ నిర్వహిస్తున్న ఏపీ లాసెట్-26 ప్రవేశ పరీక్ష మే 4న జరుగుతుందని లాసెట్ కన్వీనర్, మహిళా వర్సిటీ న్యాయ విభాగం ఆచార్యులు సీతాకుమారి బుధవారం తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు అపరాధ రుసుముతో వచ్చే నెల 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పరీక్ష ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో జరుగుతుందన్నారు. 3 సంవత్సరాల ఎల్ఎల్.బి అభ్యర్థులకు ఉదయం 9 నుంచి 10.30 వరకు, 5 సంవత్సరాల ఎల్.ఎల్.బి, రెండు సంవత్సరాల ఎల్ఎల్ఎం కోర్సు అభ్యర్థులకు మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.

## ప్రైవేటు బంకుల్లో ధరల పెంపు.. వినియోగదారుల అందోళన

నల్గోండ్ మార్చి 26,

ఉమ్మడి జిల్లా పరిధిలోని నయరా, జియో పెట్రోల్ బంక్ లలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. పెట్రోల్ లీటర్ కి 5, డీజిల్ లీటరుకి 3 రూపాయల చొప్పున పెంచారు. దాంతో వినియోగదారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వ బంకులో పెరగని ధర.. ప్రైవేట్ బంకులో పెరగటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలకు ప్రముఖులకు ఆహ్వానం

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, మార్చి 26 :
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న వేడుకలకు ప్రముఖులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు , టీపీసీసీ కార్యదర్శి జగ్గారెడ్డి కి , టీజీఏసీ చైర్మన్ నిర్మల రెడ్డి కి జిల్లా మహిళా సమాజం ప్రతినిధులు ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా సమాజం అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, ప్రధాన కార్యదర్శి గొర్రెగట్టు శారదా, యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజి పాల్గొని ఆహ్వాన



పత్రాలను అందజేశారు.మహిళల సాధికారత, సామాజిక అభివృద్ధిలో వారి పాత్రను చర్చించే ఈ కార్యక్రమానికి జిల్లాలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు.

# గనులు, క్వారీల నిర్వహణపై దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, మార్చి 26(భారత శక్తి ) : జిల్లా ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గనులు, క్వారీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మైనింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లాలో మైనింగ్ క్వారీల నిర్వహణ, ప్రధాన ఖనిజ బ్లాకుల కార్యాచరణ, భూ షెడ్యూల్/వర్గీకరణ/కడాస్ట్రల్ ప్రత్యేకతలతో పాటు రెవెన్యూ చీూజల సమస్యలు తదితర అంశాలపై.. జేసీ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన లతో కలిసి సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అపారమైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని, వాటిని జిల్లా ఆర్థిక వనరుగా సద్వినియోగం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని గనుల నిర్వహణ పనితీరుపై సమీక్షించారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని గనులు నిర్వహణలో ఉన్నాయి..? నిర్వహణలో ఉన్న అన్ని క్వారీలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..? నిబంధనలకు లోబడి నిర్వహణలో ఉన్నాయా..? అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పటిస్తున్నారా..? సామాజిక బాధ్యత, వార్షిక రాబడి, ఆదాయం తదితర అంశాలపై సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. మైన్స్, క్వారీలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటికి టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలని, రెవెన్యూ, పర్యావరణ, అటవీ సంబంధిత పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కారంకు చర్యలు చేపట్టాలన్నారు. అడిటింగ్ రిపోర్ట్ కూడా విధిగా అందజేయాలన్నారు.

# ఈ నెల 28న జెడ్పి సర్వసభ్య సమావేశం : జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

కడప, మార్చి 26(భారత శక్తి ) : ఈ నెల 28న జరిగే జెడ్పి సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు.. ప్రగతి నివేధికలతో పాటు అభివృద్ధి ప్రతిపాదనల సమగ్ర సమాచారంతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 28 (శనివారం) ఉదయం 9.30 లకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని, జెడ్పి చైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

కావున జిల్లా పరిషత్ సర్వసభ్య కమిటీ సభ్యులందరూ జిల్లాలో అభివృద్ధి ప్రగతి నివేధికలతో పాటు అభివృద్ధి చేయాల్సిన అంశాల ప్రతిపాదనలకు సంబంధించి సమగ్ర సమాచారంతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎల్పీజీ స్థానంలో పీఎన్జీ వినియోగం తప్పనిసరి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మార్చి 26 (భారత శక్తి ): పీఎన్జీ (పైప్డ్ నేచురల్ గ్యాస్) అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఉన్న వారు కచ్చితంగా ఎల్పీజీకి బదులుగా పీఎన్జీ వినియోగానికి బదిలీ కావాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వినియోగదారులకు సూచించారు.

గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో సివిల్ సప్లయ్ శాఖ ఆధ్వర్యంలో ఎల్పీజీ గ్యాస్ కు ప్రత్యామ్నాయంగా కడప జిల్లాలో అందుబాటులో ఉన్న పీఎన్జీ వినియోగంపై అవగాహన పెంచేందుకు కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధీమీనా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో వంట గ్యాస్ కొరత కొనసాగుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు పీఎన్జీ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఉన్న వారు కచ్చితంగా మారిపోవాల్సి ఉంటుంది. వారందరికీ అతి త్వరలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా ఆగిపోనుందనే విషయాన్ని కూడా తెలియజేసారు.

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా భారత్‌లో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిన సంగతి తెలిసిందేనని ప్రస్తుతం పరిస్థితులు అదుపులోనే ఉన్నా కూడా ఈ కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పైప్డ్ నేచురల్ గ్యాస్ (PNG) అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని కుటుంబాలకు ఎల్పీజీ గ్యాస్ డెలివరీని నిలిపివేయనున్నట్లు తెలిపింది. పీఎన్జీ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఆ కనెక్షన్‌కు మారాలని స్పష్టం చేసిందన్నారు. అందుకు కొంత సమయం కూడా గడువు ఇస్తున్నట్లు స్పష్టం చేసిందన్నారు.

ప్రస్తుతం ఏర్పడిన వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు పీఎన్జీని ప్రోత్సహించాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాయి. ఈ మేరకు నిత్యావసరాల చట్టం కింద కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ మంగళవారమే ఉత్తర్వులు జారీ చేసింది. పీఎన్జీకి మారడం ద్వారా గ్యాస్ సిలిండర్ల రీఫిల్స్ బుకింగ్ చేసే అవసరం తొలగిపోతుంది. అలాగే 24 గంటలు ఇంటికి గ్యాస్ సరఫరా కొనసాగుతుంది. మరోవైపు ప్రస్తుత పరిస్థితుల్లో పీఎన్జీకి మారేవారికి చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. అయితే, ఏదైనా టెక్నికల్ ఇష్యూ వల్ల ఇంటికి పైపు లైన్ కనెక్షన్ ఇవ్వడం సాధ్యం కాకపోతే అలాంటి సందర్భంలో మాత్రమే ఎల్పీజీ సరఫరా



కొనసాగుతుందని పెట్రోలియం శాఖ తెలిపింది. అయితే, పీఎన్జీ గ్యాస్ కంపెనీ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకురావాల్సి ఉంటుందని స్పష్టం చేసిందన్నారు

పిఎన్జి వినియోగదారులకు ప్రస్తుతం ఎల్పీజీ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ల సదుపాయం కూడా వర్తిస్తుందని తెలిపారు. కాగా జిల్లాలోని ప్రతి పారిశ్రామిక యూనిట్లలో అన్ని రకాల భద్రతల దృశ్య ఎల్పిజికి బదులుగా పిఎన్జి ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భవిష్యత్తులో పిఎన్జి వాడకం భద్రత కూడిన లాభదాయకమైన వనరుగా ప్రాచుర్యంలోకి వస్తుందన్నారు.

ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాల్లో కూడా ఎల్పీజీ కంటే పిఎన్జి వాడకమే అత్యధికంగా ఉందన్నారు. ప్రస్తుతం కడప నగరంలోని అన్ని గృహ అవసరాలకు తప్పనిసరిగా పిఎన్జిని ఉపయోగించుకునే విధంగా నగరపాలక సంస్థ అన్ని వార్డు సచివాలయాల పరిధిలో వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం ఎల్పిజి కొరత నేపథ్యంలో పిఎన్జి కనెక్షన్ లో ఎలాంటి అభ్యంతరాలను, ఆంక్షలు విధించాల్సిన అవసరం లేదని సూచించారు.

కడప నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రకాష్ నగర్, ఓం శాంతి నగర్, ఎర్రముక్కపల్లె, పటేల్ రోడ్, రెడ్డి కాలనీ, ఎన్జీఓ కాలనీ, పకీరపల్లే, బుద్ధ టౌన్షిప్, ద్వారకానగర్, రాజీవ్ పార్క్ ఏరియా, మారుతీనగర్, చిన్న చౌక్, వీటితో పాటు మరికొన్ని ప్రాంతాల్లో Think Gas కంపెనీ వారు పైప్ ద్వారా గ్యాస్ సరఫరా చేయుటకు దాదాపు 30,000 గృహాలకు ఇన్ స్టాలేషన్ చేసేందుకు ప్రక్రియ చేపడుతున్నారన్నారు. ఇప్పటికే 10,000 గృహాలకు పైప్స్, మీటర్ అమర్చడం జరిగిందని

ఇప్పటికే 3000 గృహాలకు పైగా నిరంతరాయంగా పీఎన్ జి గ్యాస్ కూడా సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

జేసీ డా. నిధి మీనా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పారిశ్రామిక యూనిట్లలో ఆరెంజ్ రెడ్ జోన్లలో ఉన్న యూనిట్లు తప్పనిసరిగా పిఎన్జి వాడకాన్ని అమలు చేయాలని సూచించారు ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక జీవోను కూడా విడుదల చేసిందన్నారు.

కార్యక్రమంలో think gas కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ మోహన్ పీఎన్జీ వాడకం, ఉపయోగాలు, ప్రభుత్వం కల్పించే రాయితీలు, లాభాలు మొదలైన అంశాలను పిపిటి ద్వారా వివరించగా.. పలువురు హోటల్స్ యాజమాన్య కమిటీ వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

ాచీ+ గ్యాస్ ముఖ్య ప్రయోజనాలు,
ఖర్చు తగ్గించే ఇంధనం
24ఇ7 నిరంతర సరఫరా,మీటర్ ద్వారా పారదర్శక వినియోగం,సిలిండర్ బుకింగ్ అవసరం లేకుండా, సౌకర్యవంతమైన సేవ,గాలి కంటే తేలికగా ఉండటం వల్ల లీకేజ్ ప్రమాదం తక్కువ,పర్యావరణానికి అనుకూలమైన శుభ్రమైన ఇంధనం

ప్రత్యేక ఆఫర్లు: స్మార్ట్ గ్యాస్ మీటర్ ధరను ?9,000 నుండి 6,000కు (33% తగ్గింపు), PNG గ్యాస్ గీజర్ ఇన్‌స్టాలేషన్‌పై 2,000 క్యాష్‌బ్యాక్,పరిమిత కాలం పాటు మాత్రమే అందుబాటులో ఉన్న ఆఫర్,ూా+తో పోల్చితే ాచీ+ ప్రయోజనాల్యూచీ+ గ్యాస్ వినియోగం ూా+తో పోల్చితే తక్కువ ఖర్చుతో పాటు, అధిక భద్రత మరియు నిరంతర సరఫరాను అందిస్తుంది.

LPGలో సిలిండర్ బుకింగ్, స్టాక్ సమస్యలు, మరియు లీకేజ్ ప్రమాదాలు ాచీ+లో ఉండవు.

గృహావసరాలతో పాటుగా కమర్షియల్ హోటల్ కి, వాణిజ్య అవసరాల పారిశ్రామిక పారిశ్రామిక అవసరాలకి ఇదివరకే పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేయడం జరుగుతుంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి.టోల్ ఫ్రీ: 1800 2021 999, 9010926528

ఈ కార్యక్రమంలో కేఎంసి కమోషనర్ రాకేష్ చంద్రం, డీఎస్ఓ రఘురాం, పరిశ్రమల శాఖ, పొల్యూ6కంట్రోల్ బోర్డు, సివిల్ సప్లై, సంబందిత శాఖల అధికారులు, హోటల్స్, పరిశ్రమలు తదితర కమర్షియల్ సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# పార లీగల్ వాలంటరీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్

కడప, మార్చ్ 26(భారత శక్తి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు




ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప పార లీగల్ వాలంటరీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ న్యాయ సేవా సదన్ కడప నందు నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పారా లీగల్ వాలంటరీ యొక్క పాత్ర, డ్రెస్ కోడ్, ప్రవర్తన మరియు నీతి ప్రమాణాలు మరియు లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, రాజ్యాంగం ప్రవేశిక ప్రాథమిక హక్కులు ఆర్టికల్స్ 14, 15, 16, 19, 21, 22 మరియు ప్రాథమిక విధులు, కుటుంబ చట్టాలు పి ఎన్ డి టి చట్టం, డివిసి చట్టము, జువినయిల్ జస్టిస్ చట్టము చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పాత్ర జూనియర్ జస్టిస్ బోర్డు పాత్ర చట్టంతో పిల్లల సంఘర్షణ, మహిళలపై నేరాలు, పారా లీగల్ వాలంటరీల యొక్క విధులు, లీగల్ ఎయిడ్ క్లినిక్ విధులు, నల్సా పథకములు, ఉచిత న్యాయ సహాయము, పారా లీగల్ వాలంటరీలు మరియు లీగల్ ఎయిడ్ క్లినిక్ లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, మధ్యవర్తిత్వం, నల్సా పథకములు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమములో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.

# జనగణనలో ఖచ్చితత్వం, ప్రమాణాలను తూచా పాటించాలి: డిఆర్వో & జిల్లా గణన అధికారి విశ్వేశ్వర నాయుడు

కడప, మార్చి 26(భారత శక్తి) : సమాచారం సేకరణలో ఖచ్చితత్వం మరియు ప్రమాణాలను పాటించే విధానాలపై దృష్టి సారించాలని జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా గణన అధికారి విశ్వేశ్వర నాయుడు ఫీల్డ్ ట్రైనర్లకు సూచించారు.కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో భారత సెన్సస్--2027 జనగణన కార్యక్రమంకు సంబంధించి నిర్వహణకు సంబంధించి మూడవ స్థాయి శిక్షణలో భాగంగా ఫీల్డ్ ట్రైనర్లకు 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ మే 1 నుండి 30 వరకు నిర్వహించనున్న జిల్లాలో జరగనున్న సర్వే కి సంబంధించి ఫీల్డ్ ట్రైనర్స్ కు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 2027 జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన మరియు రెండవ దశలో జనాభా గణన నిర్వహించబడుతుందన్నారు. రెండవ దశలో కుల గణన కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి దశను మే 1 నుంచి మే 30 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణలో జనాభా గణన జిల్లా ఇంచార్జి మరియు మాస్టర్ ట్రైనర్ మోహన్ రమణ మాట్లాడుతూ మూడవ దశ శిక్షణలో భాగంగా రెండవ రోజు నిర్వహించిన సెషన్‌లో, గృహ జాబితా మరియు గృహ గణనలో అడగబోయే మొత్తం 34 ప్రశ్నలను ఫీల్డ్ ట్రైనర్లకు విశదంగా వివరిస్తూ, సమాచారం సేకరణలో ఖచ్చితత్వం మరియు ప్రమాణాలను పాటించే విధానాలపై దృష్టి సారించాలన్నారు.



ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2027 జనాభా గణనను సమగ్రంగా డిజిటల్ విధానంలో నిర్వహించాలన్నారు. అదే విధంగా, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ) యాప్ యొక్క ముఖ్య ఫీచర్లు, వినియోగ విధానం పై సమగ్ర అవగాహన కల్పించారు. స్వీయ గణన విధానపు ప్రాముఖ్యతను, దాని ద్వారా సమయపాలన, ఖచ్చితత్వం, పారదర్శకత వంటి ప్రయోజనాలను వివరించారు పభుత్వం అత్యంత ప్రాధాన్యతతో సెన్సెస్ ఆఫ్ ఇండియా విభాగం నుండి ప్రత్యేక అధికారుల ద్వారా ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో నిర్వహించే జనగణన సర్వే నిర్వహణపై జిల్లా, మున్సిపల్, ఛార్జ్ లెవెల్ సెన్సెస్ సర్వే నిర్వాహకులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు.15 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ జన గణన కార్యక్రమం 2027 ఇప్పటి వరకు 16 గణాంక సర్వేగా నమోదవుతుందన్నారు. స్వాతంత్ర్యానంతరం 1952 మొదటగా ప్రారంభం కాగా ప్రస్తుతం 8వ జన గణన కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతోంది. రూ. 13 వేల కోట్ల అంచనా వ్యయంతో 16 ప్రాంతీయ భాషల్లో డిజిటల్ విధానంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. కాగా మాస్టర్ ట్రైనర్లు ప్రొఫెసర్లు శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, ఆదిలక్ష్మి, ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనగణన ఇన్‌చార్జ్ మోహన్ రమణ, డిప్యూటీ కలెక్టర్ కిరణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కడప, మార్చి 26(భారత శక్తి ) : గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ భవన సముదాయంలోని ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.



ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఈ. శ్రీకాంత్ రెడ్డి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు లక్ష్మణ్ రావు(బిజెపి), జనార్ధన్, జబీవుల్లా (తెదేపా), గౌస్ పీర్ (కాంగ్రెస్), ఫయాజ్ అహ్మద్(వైసిపి) డా.శ్రీనివాసులు (ఆప్), విశ్వనాథ్ (జేఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ల విజిట్



కడప,మార్చ్ 26 (భారత శక్తి ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి యామిని సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప ను సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మార్చి 26(భారత శక్తి ) : "పచ్చటి పందిళ్లు, మామిడాకు తోరణాలు, బంతి పూల దండలు.. శుభ శకునాలకు సంకేతాలు. రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలన, సంక్షేమ పథకాల ఫలాలతో ప్రతి ఇంటా నిత్యకళ్యాణం.. పచ్చతోరణాలతో రాష్ట్రం శ్రీరామరాజ్యాన్ని తలపిస్తోందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్తస్థాయిలో అందడంతో.. తెలుగు నేలపై.. ప్రతి గుమ్మం ముందూ పచ్చ తోరణాలు శ్రీరామ జయంతి వేడుకలను స్వాగతం పలుకుతున్నాయన్నారు. కుటుంబ జీవన గమనంలో.. కష్ట సుఖాలు సహజమే అనే సత్యానికి.. సీతారాముల ఆదర్శ జీవిత సారాంశమే నిదర్శనం అన్నారు. వారి వైవాహిక జీవితంలో ప్రతీ ఘట్టం భవిష్య తరాలకు ఆదర్శం కావాలని, రామరాజ్యాన్ని తలపిస్తున్న రాష్ట్ర పరిపాలనలో అందరికీ అందరికీ శ్రీ రామరక్ష ఉండాలని కోరుకుంటూ.. జిల్లా ప్రజలకి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేసారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 26: కామారెడ్డి రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యు పి హెచ్ సి)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో శుభ్రత, వైద్య సిబ్బంది సమయపాలన, రోగుల పట్ల వ్యవహార శైలి వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సాయి ఈశ్వరి, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫలించిన అడ్వకేట్ల పోరాటం

-న్యాయాన్ని రక్షించే న్యాయవాదులకు ఇకపై రక్షణ
-న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లు ఏర్పాటుకు కృషిచేసిన న్యాయవాదులకు కృతజ్ఞతలు
-నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్ గౌడ్

నర్సాపూర్ (భారత శక్తి న్యూస్) మార్చి 26:
న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ ఆమోదం జరగడంతో నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులందరూ అలుపెరుగని న్యాయ పోరాటం చేసి,న్యాయవాదుల పైన జరుగుతున్న హత్యలు అక్రమాలను నిర్మూలించడం కోసం, న్యాయవాదుల పైన జరుగుతున్న దాడులను చట్టంలో తీవ్రంగా పరిగణిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు ఆత్మ రక్షణ కోసం న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లు ఏర్పాటు చేయాలని అనేక పోరాటాల ఫలితంగా నేడు ప్రభుత్వం ద్వారా అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం పొందడంపై కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నర్సాపూర్ సీనియర్ న్యాయవాది, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క న్యాయవాదికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,ఇకపై అడ్వకేట్లను బెదిరించడం, గాయపరచడం వంటి చర్యలపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు కానున్నాయి అన్నారు.అలాగే వారి ఆఫీసులు,ఆస్తులపై దాడులు చేసే వారిపై కఠినమైన శిక్షలు అమలు చేయబడతాయి అని న్యాయవాదుల భద్రత,గౌరవం కోసం ఇది ఒక కీలక విజయం అని పోరాటంతో వచ్చిన న్యాయం అని పత్రిక ముఖంగా వెల్లడించడం జరిగింది.



# ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అధ్యక్ష ఎన్నికలు

## -ఓటు హక్కును వినియోగించుకున్న హైకోర్టు న్యాయవాది ఐలాపూర్ మాణిక్ యాదవ్

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, మార్చి 26:
హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికలు న్యాయవాద వర్గాల్లో అత్యంత కీలకమైనవిగా భావించబడుతున్నాయి.

ఈ ఎన్నికల ద్వారా సంఘానికి నాయకత్వం వహించే ప్రతినిధులను ఎన్నుకోవడం మాత్రమే కాకుండా, న్యాయవాదుల సమస్యలు,సంక్షేమం వృత్తిపరమైన అభివృద్ధికి దారితీసే నిర్ణయాలు తీసుకునే బాధ్యత కూడా నిర్ణయించబడుతుంది అని, ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకొని, ప్రజాస్వామ్య పద్ధతిలో సంఘ భవిష్యత్తును నిర్ణయించే ప్రక్రియలో చురుకుగా పాల్గొంటున్నామని,

ఈ సందర్భంగా న్యాయవాది మాణిక్ యాదవ్ మాట్లాడుతూ ఓటు వేయడం ద్వారా న్యాయవాదుల ఐక్యతకు, ప్రజాస్వామ్య విలువలకు తన మద్దతును తెలియజేస్తున్నామని,

అదేవిధంగా, న్యాయవాదుల దీర్ఘకాల పోరాట ఫలితంగా



అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించుకుని,ఈ బిల్లు ద్వారా న్యాయవాదులకు రక్షణ కల్పించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు పడినందుకు సహచర న్యాయవాదులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు.

న్యాయవాదుల ఐక్యత, పట్టుదల, పోరాటమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. ఎన్నికల్లో చురుకైన భాగస్వామ్యం హక్కుల సాధనలో నిరంతర కృషి ద్వారానే న్యాయవ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

ఒక వైపు బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవడం, మరో వైపు సాధించిన విజయాలను సంబరంగా జరుపుకోవడం ద్వారా న్యాయవాదుల ఆత్మవిశ్వాసం ఐక్యత మరింత పెరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొని తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.

# ప్రజా ఆరోగ్య సేవలపై కలెక్టర్ దృష్టి - ప్రత్యేక వైద్య శిబిరాల తనిఖీ

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మార్చి 26: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు.ఆసుపత్రిలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఇబ్బందులు కలగకుండా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లను పెంచాలని, ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపర్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు.అనంతరం ఓపీ విభాగాలు, సర్జికల్, స్త్రీ, పురుషుల మెడికల్ ఓపీలు, ఫార్మసీ డిస్పెన్సింగ్ యూనిట్, ఫార్మసీ స్టోర్స్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, క్రిటికల్ కేర్ విభాగం తదితరాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.తదుపరి స్థానిక రైతు బజార్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వందరోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తహీనత,కంటి, చెవి, దంత సమస్యలు, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన చికిత్సకు రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు

కలెక్టర్ కు వివరించారు.అనంతరం మార్వ్బ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, హెల్త్ రికార్డుల నిర్వహణ, మెడికల్ ఆఫీసర్ గది, ఔషధ నిల్వ గది, ప్రయోగశాల తదితర విభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ కవిత, డాక్టర్ శశాంక్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# నిర్భయ నిధులతో మహిళలకు భద్రత : జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 26 (భారత శక్తి) : నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మహిళలు మరియు బాలికల రక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిర్భయ నిధి పథకం ద్వారా ములుగు జిల్లాలో "ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ ఉమెన్ అండ్ గర్ల్స్" పైలట్ ప్రాజెక్ట్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని తమ ఛాంబర్ లో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా భద్రతా ప్రమాణాలను పెంచడంపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

ములుగు జిల్లాలోని మహిళలు, బాలికలు మరింత సురక్షితమైన సౌకర్యవంతమైన అవకాశాలను కలిగి ఉండేందుకు గాను పింక్ ఆటోస్ సౌకర్యాలను కల్పించడం, జన సమూహ కూడలిలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు,వివిధ వృత్తులలో పనిచేస్తున్న బాలింత మహిళలు, వారి శిశువుల భద్రత, పరిరక్షణకై పని ప్రదేశాలలో ప్రత్యేక క్రెష్ సెంటర్ల ఏర్పాటు, డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి, జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రదేశాలైన మేడారం, లక్నవరం, రామప్ప, బోగత, మల్లూరు ఒ దేవాదుల



మొదలైన పర్యాటక కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ అంశాలతో కూడిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉండగా వెంటనే ప్రతిపాదనలను చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి డబ్ల్యు ఓ ప్రేమలత, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, ఆర్డీవో శ్రీనివాస్, డి ఎం సి రమా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల సబ్ ఇన్స్పెక్టర్ ను సన్మానించిన మిట్ట స్వరూప బిక్షపతి

జనగామ ప్రతినిధి(భారత శక్తి)మార్చి26
జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామం




ఒకటవ వార్డ్ మెంబర్ మిట్ట స్వరూప బిక్షపతి గురువారం దేవరుప్పుల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సృజన్ కుమార్ ను శాలువాతో సన్మానం చేయడం జరిగింది.

# భవన కార్మికులు రాజుకు ప్రమాదవశాత్తు గాయాలు

రేగొండ, మార్చి 26 ( భారత శక్తి.) కోటంచ గ్రామంలో గురువారం రావేల రాజు గల వ్యక్తి రేగొండ మండలంలోని



కొడవటంచ గ్రామము లో కొత్త గ్రామ పంచాయతీ భవనము నిర్మాన పనులు చేస్తుండగా పనిలో భాగంగా భవన కార్మికుడు కాలు జారీ భవనమీది నుండి కింద పడ్డాడు. నడుము బాగానికి, ఎడమ చెయ్యికి తీవ గాయాలు అవటం వలన తోటి కార్మికులు 108అంబులెన్సు కి సమాచారం అందించారు. అక్కడి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స అందిస్తూ వరంగల్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. తీవ్రమైన గాయాలు అయ్యిన ప్రస్తుతం కోలు కుంటున్నారని 108 సిబ్బంది దేవేందర్ తెలిపారు.సకాలం స్పందించి 108, తోటి కార్మికులు, గ్రామస్తులు, సర్పంచి తోటి భవన కార్మికులను అభినందించారు.

# భూపాలపల్లిలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి ప్రతినిధి, మార్చి 26 (భారత శక్తి ) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా, పారదర్శకంగా కొనసాగాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం భూపాలపల్లిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ (లక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా వినియోగదారులకు అందిస్తున్న సేవలు, పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా విధానం, నిల్వల పరిస్థితి, అమ్మకాల విధానం, భద్రతా ప్రమాణాలను నిశితంగా పరిశీలించారు. పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, వినియోగదారులకు సమయానికి సరఫరా అందేలా అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.

ప్రజలు సామాజిక మాధ్యమంలో ప్రచారం అవుతున్న వదంతులను నమ్మవద్దని, అవసరానికి అనుగుణంగా మాత్రమే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎలాంటి కొరత లేకుండా సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఆయిల్ కంపెనీలు ఇండెంట్ల ఆధారంగా నిరంతర సరఫరా కొనసాగిస్తున్నాయని వెల్లడించారు.

వదంతుల నేపథ్యంలో ఎవరైనా అక్రమంగా నిల్వలు చేయడం లేదా అక్రమంగా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేపడితే, వారిపై చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కోసం కలెక్టర్ అధ్యక్షతన ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ పనిచేస్తోందని తెలిపారు. ఈ కమిటీ ద్వారా నిత్యవసర సరఫరాలపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని పేర్కొన్నారు.

పెట్రోల్ బంక్ యజమానులు ధరల బోర్డులు, నిల్వ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని, వినియోగదారులతో వినయంగా ప్రవర్తించాలని ఆదేశించారు. ఆయిల్ కంపెనీల గైడ్‌లైన్స్‌ను తప్పనిసరిగా పాటిస్తూ, తగినంత స్టాక్ నిల్వ ఉంచి, సమయానికి ఇండెంట్లు పెట్టాలని సూచించారు.

ఈ తనిఖీలో పౌర సరఫరాల అధికారి శరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ అంగన్వాడీ 2 కేంద్రానికి ఎస్బిఐ సిఎస్ఆర్ సహకారం అభినందనీయం: ఐ సి డి ఎస్- పిడి - నరసింహారావు

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)మార్చి 26:
సూర్యాపేట అర్బన్ భగత్ సింగ్ నగర్ అంగన్వాడి కేంద్రం 2 కు ఎస్బిఐ సహకారం అభినందనీయమని ఐసిడిఎస్ పిడి నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్బిఐ మేనేజర్ నరసింహారావు కిషోర్లు, అదేవిధంగా మిత్ర హోలీ స్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ఎస్బిఐ పాన్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్బిఐ ఆధ్వర్యంలో పిల్లలకు అవసరమైన అనేక ఉపకరణాలను అందజేస్తున్నారని తెలిపారు.ఎల్ఈడి టీవీలు రైస్ కుక్కర్లు వాటర్ ఫిల్టర్లు స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు గ్లాసులు కప్పులు పిల్లలకు సంబంధించిన పలకలు పుస్తకాలు పెన్సిల్లు తదితర సామాగ్రిని పంపిణీ చేస్తున్నామన్నారు.అంగన్వాడీ పిల్లలకు ఇలాంటి సామాగ్రిని అందించడం సంతోషంగా ఉందని చెప్పారు.పిల్లల విద్యా పోషణ అభివృద్ధి ఇలాంటి సేవలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు.పిల్లలకు ప్లేట్లు వాటర్ బాటిల్ బ్యాగులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిడిపిఓ సుబ్బలక్ష్మి, సూపర్వైజర్ శ్రీదేవి, వార్డు కౌన్సిలర్ కీర్తి, అంగన్వాడీ టీచర్ అరుణాదేవి, తదితరులు పాల్గొన్నారు.



వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం


# 'ధురంధర్' దర్శకుడి వార్నింగ్



రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా మార్చి 19న విడుదలైన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. కేవలం ఏడు రోజుల్లోనే రూ. 1,006 కోట్లు వసూలు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. అయితే, ఈ సినిమాలోని ఒక పాత్రను కించపరిచేలా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలపై దర్శకుడు ఆదిత్య ధర్ తీవ్రంగా స్పందించారు. సినిమాలో 'జస్కీరత్' అనే సిక్కు పాత్ర తలపాగా ధరించి సిగరెట్ తాగుతున్నట్లు ఉన్న ఫొటో పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తో సృష్టించిన నకిలీ చిత్రం అని ఆయన స్పష్టం చేశారు. తమ సినిమాలో కానీ, అధికారిక ప్రోమోల్లో కానీ అలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని, సిక్కు సమాజంపై తమకు ఎంతో గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టించేందుకు ఇలాంటి మార్ఫింగ్ ఫొటోలను వైరల్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని ఎవరూ నమ్మవద్దని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.

ప్రధాని మోదీపై

# 'కాంతార' నటుడు ఫైర్



అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇంధన కొరత నేపథ్యంలో దేశ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునివ్వడంపై 'కాంతార' నటుడు కిషోర్ సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడ్డారు. గత పదేళ్లలో దేశాన్ని కులమతాల వారీగా విడగొట్టి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని కలిసి ఉండాలని అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. దేశాన్ని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులుగా విడగొట్టి ప్రజల మధ్య ద్వేషాన్ని నింపిన తర్వాత, ఇప్పుడు విపత్తులు వస్తున్నాయని అందరినీ ఏకం కావాలని కోరడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. నోట్ల రద్దు, రఫేల్ ఒప్పందం, కరోనా లాక్‌డౌన్, అగ్నివీర్, వ్యవసాయ చట్టాల వంటి కీలక నిర్ణయాల సమయంలో ప్రజలను, ప్రతిపక్షాలను కనీసం సంప్రదించారా? అని నిలదీశారు. కరోనా సమయంలో సుమారు 50 లక్షల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం వారిని లెక్కలోకి తీసుకోలేదని కిషోర్ మండిపడ్డారు. ప్రజలు గొర్రెల మందలా చావడానికి సిద్ధంగా లేరని హెచ్చరించారు. మణిపూర్, కశ్మీర్, లడఖ్ సమస్యలపై ప్రధాని మౌనాన్ని ఆయన తప్పుబట్టారు. యుద్ధ నేరాలకు పాల్పడుతున్న దేశాధినేతలను (ఇజ్రాయెల్) కౌగిలించుకునే ముందు ప్రజల అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నిస్తూ, ప్రధాని తీరును 'నాన్‌బయోలాజికల్ మ్యాడ్నెస్' (అశాస్త్రీయమైన వెర్రితనం) గా అభివర్ణించారు. దేశ అత్యున్నత పదవికి గౌరవం ఇవ్వలేని వారు ఆ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.

విడాకులు తీసుకోబోతున్నట్టు వస్తున్న వార్తలపై

# ప్రియాంక చోప్రా స్పందన!

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, తన వైవాహిక జీవితంపై సాగుతున్న నెగటివ్ ప్రచారానికి ముగింపు పలికారు. నిక్ జోనాస్‌తో ఆమె విడిపోతున్నారంటూ వస్తున్న వార్తలను ఆమె కొట్టిపడేశారు. ఈ వార్తలు కేవలం కల్పితమని... దేశం, మతం, వయసు వంటి అంశాలను సాకుగా చూపి కొందరు విషప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కేవలం ఆరు నెలల పరిచయంతోనే పెళ్లి చేసుకున్నప్పటికీ, తమ మధ్య ఉన్న గౌరవం, నిక్ చూపే నిజాయతీ ఈ ఎనిమిదేళ్ల ప్రయాణాన్ని ఎంతో మధురంగా మార్చాయని ప్రియాంక తెలిపారు. బయటి వ్యక్తుల అభిప్రాయాలు తమ బంధాన్ని ప్రభావితం చేయవని తేల్చి చెప్పారు. తన కుమార్తె మాల్తీ మేరీ ప్రైవసీ విషయంలో తాను చాలా కఠినంగా ఉంటానని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఫొటోలు తీయడం, సోషల్ మీడియాలో వైరల్ చేయడం వంటివి తనకు నచ్చవని, అందుకే తన బిడ్డ భద్రత కోసం ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు.

# 'బ్యాండ్ మేళం' మూవీ రివ్యూ




'కోర్ట్' చిత్రంతో అలరించిన జంట హర్ష రోషన్, శ్రీదేవి ముఖ్యతారలుగా నటించిన తాజా చిత్రం 'బ్యాండ్ మేళం'. పలు విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన కోన వెంకట్ తన నిర్మాణ సంస్థలో ఈ చిత్రాన్ని నిర్మించాడు. 'కోర్ట్' చిత్రంతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ యువ జంటకు 'బ్యాండ్ మేళం' మూవీ సక్సెస్‌ను అందించందా? సినిమాలో ప్రేక్షకులను అలరించే అంశాలున్నాయా? లేదా అనేది చిత్ర సమీక్షలో తెలుసుకుందాం.. గిరి (హర్ష రోషన్) తనకు చదువు సరిపడదని చదువును మధ్యలోనే మానేసి సంగీత దర్శకుడు అవ్వాలనే కోరికతో ఫ్రెండ్స్‌తో కలిసి ఓ బ్యాండ్ బ్యాచ్‌ను రన్ చేస్తుంటాడు. గిరి మరదలు రాజీ (శ్రీదేవి) చదువులో టాపర్‌గా ఉంటుంది. ఈ ఇద్దరికి పెద్దయ్యాక పెళ్లి చేయాలని ఇరువురి తల్లిదండ్రులు చిన్నప్పుడే నిర్ణయించుకుంటారు. కాని పరిస్థితులు మారిపోవడం. దీనికి తోడు గిరి చదువుకోకుండా, ఎటువంటి లక్ష్యం లేకుండా ఉండటంతో రాజీ కూడా గిరిని దూరం పెడుతుంది. కానీ గిరి మాత్రం రాజీ తనకు కాబోయే భార్య అని అందరికి చెప్పుకొంటుంటాడు. కానీ రాజీ తండ్రి, సాయన్న (సాయికుమార్) ఓ పెళ్లి సంబంధం చూసి రాజీకి పెళ్లి చేయాలని అనుకుంటాడు. ఈ సమయంలో రాజీ ఏం చేసింది? రాజీ, గిరిల పెళ్లి జరిగిందా? గిరి తన మరదలు మనసు గెలిచాడా? లేదా? సంగీత దర్శకుడిగా ఎదగాలనే అతని కల ఫలించిందా? లేదా తదితర విషయాల్ని వెండితెరపై చూసి తెలుసుకోవాల్సిందే. బావ మరదళ్ల ప్రేమకథతో ఇప్పటి వరకు తెలుగులో చాలా సినిమాలొచ్చాయి. ఆ నేపథ్య కథతో వచ్చిన ఈ సినిమా చూస్తుంటే ప్రతి సన్నివేశంలో ఆ పాత సినిమాలే గుర్తొస్తాయి. ఏ మాత్రం కొత్తదనం లేని రొటీన్ కథతో, బలహీనమైన సన్నివేశాలతో, అలరించని పాత్రలతో రూపొందించిన సినిమా ఇది. కథ, కథనాలు ఎంతో రొటీన్‌గా బోరింగ్‌గా అనిపిస్తాయి. సినిమా ప్రారంభం నుంచే అందరిలో ఈ ఫీల్ కలుగుతుంది. ఓ కొత్త తరహా కథతో, ఓ కొత్త సన్నివేశంతో ప్రేక్షకులను అలరించాలనే తపన మచ్చుకు కూడా సినిమాలో కనిపించదు. హీరో, హీరోయిన్ మధ్య వచ్చే సన్నివేశాలతో పాటు ప్రతి సీన్ భారంగా నడుస్తుండటంతో సినిమా ఆద్యంతం ఎక్కడా కూడా ఆసక్తిని కలిగించదు. తొలిభాగం సహనానికి పరీక్షగా నిలిస్తే.. రెండో భాగం చూడాలని ఓపికగా థియేటర్‌లోనే ఉన్నవాళ్లకు ఇంటర్వెల్ తరువాత వచ్చే సన్నివేశాలు కూడా అంతకు మించిన పరీక్షగా మారిపోతాయి. ఈ చిత్రంలో పాత్రలు కూడా సరైన రీతిలో దర్శకుడు తీర్చిదిద్దలేదు. హీరో, హీరోయిన్లు, ఇతర పాత్రలు మాట్లాడే తెలంగాణ యాస సహజంగా అనిపించదు. 'కోర్ట్' ద్వారా రోషన్, శ్రీదేవిల జంటకు వచ్చిన క్రేజ్‌తో ఇమ్మీడియట్ మరో సినిమా తీసేయాలనే హడావుడే తప్ప, ఓ మంచి సినిమాను ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశం మేకర్స్‌లో ఉన్నట్లుగా కనిపించలేదు. 'కోర్ట్' సినిమాలో టీనేజ్ జంటగా అలరించిన ఈ జంట పాత్రలు ఈ సినిమాలో సరైన రీతిలో తీర్చిదిద్దకపోవడంతో రెండూ పాత్రలు ఆకట్టుకునేల లేవు. గిరిగా హర్ష్ రోషన్ నటన పరిధి మించిన విధంగా కనిపిస్తుంది. చాలా చోట్ల ఆయన డైలాగ్ డెలివరీ, నటన, హావాభావాలు శ్రుతి మించినట్లుగా అనిపిస్తుంటాయి.

# సినిమా



# చెర్రీ కనురెప్పకు సర్జరీ

'పెద్ది' షూటింగ్‌లో గాయపడిన రామ్ చరణ్ కనురెప్పకు ఇవాళ సర్జరీ జరిగినట్టు మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియాలో వెల్లడించారు. చరణ్‌కు సర్జరీ చేసిన వైద్యులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. "చరణ్ కనురెప్పకు మీరు సరైన సమయంలో, ఎంతో నైపుణ్యంతో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. మొదట మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ, మీ మాటలు భయాన్ని పోగొట్టి ధైర్యాన్నిచ్చాయి" అని పేర్కొన్నారు. చికిత్స అందించిన వైద్యులకు తమ కుటుంబం ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటుందని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ వార్త తెలుసుకున్న అభిమానులు రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు.

# నిర్మాతగా పవన్ భార్య?



స్టార్ హీరోల భార్యలు నిర్మాణ రంగంలోకి రావడం కొత్తేమీ కాదు. మహేష్ సినిమాలకు నమ్రత శిరోద్కర్, రామ్ చరణ్ సినిమాల బాధ్యతల్లో ఉపాసన కొంత వరకు పాలు పంచుకుంటున్నారు. ఇప్పుడు అదే బాటలో అన్నా లెజ్నేవా కూడా పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ నిర్మాణ వ్యవహారాలను, ముఖ్యంగా పీకే క్రియేటివ్ వర్క్స్ భాగస్వామ్యంతో వచ్చే చిత్రాలను పర్యవేక్షించే అవకాశం ఉందని ఫిల్మ్‌నగర్ టాక్. ఇటీవల ఆమె సోషల్ మీడియాలోకి ఎంటర్ అయిన సంగతి తెలిసిందే. ఇంతకాలం సైలెంట్ గా ఉన్న అన్నా లెజ్నేవా ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లోకి ప్రవేశించడం, పవన్ తన భార్యకు సాదర స్వాగతం పలకడం చూస్తుంటే ఇది వ్యాపార వ్యూహం అనే వాదన వినిపిస్తోంది. ఏపీ డిప్యూటీ సీఎంగా రాజకీయాల్లో బిజీగా ఉన్నప్పటికీ హీరో సినిమాలను వదిలిపెట్టే ఉద్దేశం లేదని తాజా చిత్రాల వేగం చూస్తుంటే అర్థం అవుతోంది. తన సినిమాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పార్టీ కోసం, సామాజిక సేవల కోసం ఉపయోగిస్తానని గతంలోనే పవన్ ప్రకటించాడు. ఇక ఆమె అధికారికంగా నిర్మాణ రంగంలోకి దిగితే మెగా అభిమానులకు డబుల్ ధమాకే కానుంది.

# పుష్ప 3లో అనుష్క శర్మ?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పుష్ప సీరిస్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఇప్పుడు పుష్ప 3 పై సోషల్ మీడియాలో వార్తలు తెగ హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ నేపథ్యంలో పుష్ప 3 సినిమాలో అనుష్క శర్మ నటిస్తారని సోషల్ మీడియాలో ఓ పోస్ట్ వైరల్ గా మారింది. తన భర్తతో కలిసి లండన్ లోనే ఉంటున్న అనుష్క శర్మ, 8 సంవత్సరాల తర్వాత మళ్లీ స్క్రీన్ పైన కనిపించేందుకు సిద్ధమవుతున్నట్లు నడుస్తోంది. అట్లీఅల్లు అర్జున్ కాంబినేషన్ లో అనుష్క శర్మ నటిస్తుందని ముందుగా వార్తలు వచ్చినప్పటికీ, ఇప్పుడు పుష్ప 3 అంటున్నారు. ఇందులో అనుష్క శర్మకు స్పెషల్ రోల్ ఉంటుందని ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఎంత మేరకు వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది.



# డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ఉద్యమిద్దాం

*** డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు**

డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించింది. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచిన యువత డ్రగ్స్ ఆల్కహాల్ మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత వినాశన కరంగ మారింది ఆశలు ఆకాంక్షలు కన్న కలలు విచ్ఛిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయం. ఐ'రా'స జూన్26 న ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్య దేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. డ్రగ్స్ మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల వినియోగం రావాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌరసమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశం

*** పత్రికల్లో మీడియాలో డ్రగ్స్. మాదక ద్రవ్యాల వినియోగం వార్తలు సమాజాన్ని కలవర పెడుతున్నాయి.**

ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతుంది. చిన్న పట్టణాల నుంచి మెట్రోపాలిటన్ నగరాలకు డ్రగ్స్ వ్యాపారం మూడు పువ్వులు అరవై కాయలుగా కొనసాగుతుంది స్కూల్ కాలేజీ యూనివర్సిటీలు డ్రగ్స్.విక్రయ కేంద్రాలుగా విలసిల్లుతున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యాపారం మాఫియా యువతను నిర్వీర్యం చేస్తూ లక్షల కోట్ల చీకటి వ్యాపారం చేస్తున్నాయి. యువత మత్తు కు ఆకర్షితులై మత్తు నుండి బయట పడలేక తమ జీవితాలను బలిచేసుకుంటున్నారు. కొంత మంది ఆత్మహత్యలకు పాల్పదుతున్నరు.

*** పెరిగిన డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం**

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 269 మిలియన్ల మంది మాదక ద్రవ్యాలకు బానిస అయ్యారని నివేదికలు వెల్లడించాయి. వీరే కాకుండా ఎప్పుడన్నా ఒకసారి వినియోగించేవారు 5.5% మంది ఉన్నారు. దేశంలో మద్యం వినియోగించే వారు 16 కోట్ల మంది గంజాయి 3.1 కోట్లు హీరోయిన్ 2.8 కోట్లు కొకైన్ ఇతర మత్తుపదార్తాలు 1.18 కోట్ల మంది వాడుతున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచ వ్యాప్తంగా 2004లో 21 శాతం వాడుతుంటే నేడు 29.5% పెరిగిందని యు'ఎన్'ఓ'డి'సి విడుదల చేసిన నివేదిక తెలిపింది .ఈ నివేదిక ప్రకారం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ప్రపంచ వ్యాప్తంగా అర మిలియను మంది 2019లో మరణిస్తే ఇండియాలో జరిగిన ఆత్మహత్యల్లో ఎక్కువ శాతం ఈ కోవకు చెందినవేనని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ఉపయోగించే వారు 0.71 శాతం ఉంటే ప్రపంచ సగటు కంటే ఎక్కువగా మన దేశంలో 2.65% ఈ ప్రమాదకరమైన డ్రగ్స్ వాడుతున్నారని నివేదిక పేర్కొంది 1985లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్సెస్ చట్టం ప్రకారం మాదద్రవ్యాలు కలిగి ఉండటం సరఫరా ఉత్పత్తి చట్టరీత్యా నేరం అయినప్పటికీ ఈరోజు మనదేశంలో విచ్చల విడిగా డ్రగ్స్ దొరుకుతూనే ఉన్నాయి. వాడకం పెరుగుతుంది ఇంతటి ప్రమాదకరమైన సమస్య రోజురోజు కు తీవ్రమవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీని కోసం తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి.

*** నిరంతర అప్రమత్తత**

డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం డాగ్స్ అక్రమ రవాణా కు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలు ఒక రోజు కాకుండా నిరంతరం జరగాలి. వీటివల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలి. ఈ సమస్య పరిష్కరించడానికి సమర్థవంతమైన పాలన చట్టబద్ధమైన విధానాలను రూపొందించాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థలు మహిళా సంఘాలు పౌర సమాజం స్వచ్ఛంధ సంస్థలు మాదక ద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు కార్యక్రమాలు పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి .డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక సమాచారాన్ని పంచుకోవాలి మాదకద్రవ్యాలు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థలు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు విద్యావేత్తలు సమిష్టిగా కృషి చేయాలి ఒక్కరోజు మాత్రమే దీని గురించి ఆలోచించి మర్చిపోకూడదు అక్రమ రవాణా ఎదుర్కోవడానికి అంతర్జాతీయంగా దేశాల మధ్యన సహకారం అవసరం. వ్యక్తులు కుటుంబాలు సమాజాలపై మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి అవగాహన చైతన్యం కలిగించాలి .నివారణ చికిత్స పునరావా స కార్యక్రమాలను ప్రోత్సహించాలి . మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ సంపూర్ణ భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజం యొక్క ప్రాముఖ్యతను ప్రచారం చేయాలి . వర్క్ షాపలు సదస్సులు చర్చలు ఏర్పాటు చేయాలి. మత్తు పదార్థాలు కు వ్యతిరేకంగా ప్రచారం చేసే వ్యక్తులను సంస్థలను అవార్డులుఇచ్చి ప్రోత్సహించాలి. పాఠశాలలు కళాశాలలో డ్రగ్స్ ప్రభావాలు గురించి సదస్సులు నిర్వహించాలి. నైతిక విద్యను పాఠ్యాంశంలో ప్రవేశపెట్టి డ్రగ్స్ రహిత ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించే విద్య బోధన పాఠ్య ప్రణాళికలు అమలు చేయాలి.

*** కాశ్మీర్ మాదక ద్రవ్యాల ప్రభావం***

కాశ్మీర్ ప్రాంతములో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగానికి యువత బానిసలుగా మారిపోతున్నారు. జమ్ము కాశ్మీర్లో దాదాపు 10 లక్షల జనాభా వుంటే 8 శాతం ప్రజలు గంజాయి ఓపియాయిడ్లు వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డారు ఈ సమాచారాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో వెల్లడించారు. రేహబి లేషన్ కొరకు వచ్చే రోగుల సంఖ్య ఓ 10 ఏళ్లకు ముందు రోజుకు 10 _ 12 డ్రగ్స్ అడ్డిక్షన్ కేసులు వచ్చేవి ఇప్పుడు 150 200 కేసులు వస్తున్నాయి ఇది ఆందోళన కలిగించే విషయం అని సైక్రటిస్ట్ డాక్టర్ ప్రొఫెసర్ యాసిర్ రాధార్ ప్రకటించారు. దేశంలో చాలా చోట్ల డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యసారం విస్తరించి వుంది.

*** ఐ 'రా'స నివేదిక డ్రగ్స్ అంచనా**

ఐక్య రాజ్య సమితి నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 157 దేశాల్లో గంజాయి సాగు అవుతుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో ఈ సమస్య తీవ్రంగా వుంది ఈశాన్య రాష్ట్రాలు అంతర్జాతీయ పోర్టులు ప్రైవేట్ పోర్టులు ద్వారా ఎక్కువ సప్లయ్ అవుతుంది కృష్ణా పట్నం పోర్టు శంషాబాద్ ఎయిర్ పోర్టులో డ్రగ్స్ మాదక ద్రవ్యాలు పట్టుబడుతున్నాయి.అభివృద్ధి చెందుతున్న పేద దేశాలలో ఈ వ్యాపారం ఎక్కువగా జరుగుతుంది. ప్రపంచీకరణ కార్పొరేటీకరణ ప్రభావం వల్ల డాగ్స్ వ్యాపారం విస్తరిస్తుంది. 20 30 నాటికి మాదకద్రవ్యాల వ్యాపారం 11% పెరిగిపోతుందని ఐ'రా'స నివేదిక పేర్కొంది. ఆకలి 'దారిద్రం 'పేదరికం నిరుద్యోగం' వైద్యం అందకపోవడం లాంటి అనేక సమస్యలతోసతమవుతున్న ప్రజలను కార్పొరేట్ సంస్థలు మాదకద్రవ్యాల వ్యాపారంతో దేశాన్ని దోచుకోవడంతో పాటు యువతను నిర్వీర్యం చేస్తున్నారు. మత్తుకు బానిస లైన యువత డాగ్స్ ను పొందడం కోసం అనేక ఘాతకాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. యువత హింసకు దోపిడీకి పాలుపడుతున్నారు. హింస పెరిగిపోతుంది. కార్పోరేట్ సంస్థల ప్రభుత్వాలు అండగా నిలవడం కరోన మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలోను కార్పొరేట్ల దందాను ప్రభుత్వాలు అరికట్టలేకపోయాయి. ఉచిత వాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రవర్తించి కాసులు దండుకునేందుకు దారులు వేసింది.



**నేదునూరి కనకయ్య**
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్9440245771

*** యువత శక్తి నిర్వీర్యం**

డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం యువతను శారీరకంగా మానసికంగా కుంగ తీస్తుంది. తీవ్రమైన భావోద్వేగాలకు గురిచేస్తుంది. యువ శక్తే దేశ శక్తి అంటున్న ప్రభుత్వాలు యువ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసే బలహీన పరిచే మత్తు పదార్థాల మాదక ద్రవ్యాల వైపు పయనిస్తున్న యువతను కట్టడి చేయలేక పోవడం పాలకుల నిలక్ష్యానికి ప్రతీక డ్రగ్స్ వినియోగం వల్ల దేశాభి వృదికి వెన్నెముకగా వుండ వలసిన యువత నిర్విర్యంఅవుతుంది. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే భౌతిక మానసిక సామాజిక ఆర్థిక నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలి. నషా ముక్త్ భారత్ అభియాన్ పథకం ద్వారా 272 జిల్లాలో 13000 మంది వలంటర్లను పెట్టి డ్రగ్స్ అరికట్టాలన్న కార్యాచరణ అమలుకు నోచుకోలేదు.

*** డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

- >> ప్రభుత్వం పబ్బులు 'క్లబ్బులు సినీ పరిశ్రమలో పాటశాల కళాశాల స్థాయిలో డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృ త స్థాయిలో నిర్వహించాలి.
- >> డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి దోషులకు కఠిన శిక్షలు అమలు చెయ్యాలి.
- >> ఐటి పరిశ్రమలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వ్యాపారాన్ని అరికట్టాలి.
- >> డ్రగ్స్ అడిక్ట్ గా మారిన యువతకు సమగ్ర వైద్య ఆరోగ్య పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి
- >> కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల మీద అవగాహన కలిగించాలి.
- >> మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడటానికి విద్య నివారణ చికిత్స చట్టాల అమలుతో కూడిన ఏకీకృత విధానం అమలు చెయ్యాలి.
- >> మాదక ద్రవ్యాల దుర్వినియోగం సమాజం ఉమ్మడి సమస్య డ్రగ్స్ రహిత సమాజ స్థాపన ప్రతి పౌరుని

*** సామాజిక బాధ్యత**

- >> భవిష్యత్తు తరాలకు డ్రగ్స్ మాదక ద్రవ్యాల బారిన పడకుండా సమగ్ర మాదక ద్రవ్యాల వ్యతిరేఖ వ్యూహాన్ని ప్రభుత్వాలు అనుసరించాలి.
- >> ప్రతి పౌరుడు ఆరోగ్యకరమైన సురక్షితమైన ప్రపంచం వైపుకు ప్రోత్సహించిన నాడే డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినానికి సార్థకత. డ్రగ్స్ మాదక ద్రవ్యాల మహమ్మారి నుండి యువతను రక్షించే చర్యలు ప్రభుత్వం చేపట్టాలి
- >> యువతే దేశ భవిత డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం దీక్ష బూనాలి.
- >> అందరికీ ఆరోగ్యం లక్ష్య సాధనకు సమగ్ర వైద్య ఆరోగ్య సంరక్షణ సంగ్ర వ్యాహాలను రూపొందించి డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రభుత్వాలు సమాజం ఉద్యమించాలి.



## ఘనంగా తూర్పు భరత్ సాయి రెడ్డి జన్మదిన వేడుకలు

సంగారెడ్డి, మార్చి 26 (భారతశక్తి): టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కుమారుడు తూర్పు భరత్ సాయి రెడ్డి జన్మదిన వేడుకలు సంగారెడ్డి లో ఘనంగా జరిగాయి. టీబిఆర్ యువసేన, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ ల ఆధ్వర్యం లో ఈ బర్త్ డే వేడుకలు నిర్వహించారు. భరత్ సాయి రెడ్డి కి శాలువాలు కప్పి, బొకెలు అందించి శుభాకాంక్షలు అందజేశారు. బాణాసంచా కాల్చి తమ యువనేత జన్మదినం సందర్భంగా సంబురాలు. నిర్వహించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులకు భరత్ సాయి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ , కిరణ్ గౌడ్, వెంకట్ రాజు, మహేష్ లతో పాటు కౌన్సిలర్ లు తోపాజి హరీష్, శ్రీశైలం, ప్రసాద్, రమేష్ , కిరణ్, ఫయాజ్, అశ్విన్, శైలేందర్ రెడ్డి, సతీష్, ప్రశాంత్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2 నుంచి ఇంటిగ్రేటెడ్ భూభారతి ప్రయోగాత్మక అమలు

హైదరాబాద్, ఏప్రిల్ 2 (భారతశక్తి): నుంచి ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్‌ను 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. నారాయణపేట జిల్లా కోస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయంలో రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్‌తోపాటు ఎన్ఐసీ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ధరణి పోర్టల్‌లోని చిక్కుముడులను విప్పేందుకు ప్రభుత్వం భూభారతి పోర్టల్‌ను రూపొందించిందన్నారు. రెవెన్యూ, సర్వే, స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకి తీసుకొచ్చేందుకు ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీనిని భూ లావాదేవీల వివరాలు పూర్తిగా కనిపించే పారదర్శక వ్యవస్థగా పేర్కొన్నారు. ప్రతి సర్వే నెంబర్‌కు ఆధార్ తరహాలో 'భూదార్ నెంబర్' కేటాయించనున్నట్లు వివరించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జతచేయడం ఈ మండలాల్లో అమలు చేయబోతున్నట్లు చెప్పారు.

# ప్రొటీన్లతో అలసట మాయం!

**ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులతో క్షణం తీరిక ఉండదు. మరోవైపు ఆఫీసులో ఒత్తిడి, అలసటతో సతమతమవుతాం. ఇలాంటి బిజీ లైఫ్‌స్టైల్‌తో ఎదురయ్యే అలసటను దూరం చేసుకొని చురుగ్గా మారాలంటే ప్రొటీన్లు నిండిన ఆహార పదార్థాలను రోజువారీ డైట్‌లో చేర్చుకోవాలని చెబుతున్నారు నిపుణులు.**









**నట్స్**

ప్రొటీన్లతో నిండిన బాదంపప్పు, పిస్తా, అక్రోట్.. వంటి గింజలను ప్రతిరోజూ మితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయట. సలాడ్లు, ఉడికించిన కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**పాలు, పాల పదార్థాలు**

కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాలు, పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు అదుపులో ఉంచడానికీ తోడ్పడతాయట. ఈ క్రమంలో తక్కువ కొవ్వులుండే పాల పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

**సోయాబీన్స్**

సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మోతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. అయితే ఇవి కొంతమందికి పడకపోవచ్చు. అలాంటి వారు వీటిని తీసుకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

**ఇవి కూడా!**

- * బఠాణీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది.
- * చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా3 కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.
- * మాంసాహారంలోనూ ప్రొటీన్లు మెండుగా ఉంటాయి. అయితే వీటిలో కొవ్వులు కూడా ఎక్కువగా ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలంటున్నారు నిపుణులు.
- * కోడిగుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది. కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్న వారు, గుండెజబ్బులు.. వంటి సమస్యలున్న వారు డాక్టర్ సలహా తీసుకున్న తర్వాతే వీటిని ఆహారంలో చేర్చుకోవాలి.

# దక్షిణ అయోధ్యమైన భద్రాద్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

**: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 26 (భారతశక్తి): భక్త రామదాసు నిర్మించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం "దక్షిణ అయోధ్య"గా ప్రసిద్ధి చెందినదని, ఈ పవిత్ర క్షేత్రానికి దేశ విదేశాల నుంచి భారీగా భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం, మహా పట్టాభిషేకం ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించేందుకు విచ్చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, వీఐపీలు, వివిఐపీలు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని మంత్రి ఆదేశించారు. శుక్రవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు స్వామివారి కల్యాణం, 28వ తేదీన అదే సమయాల్లో మహా పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.351 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. స్వామివారి కల్యాణం అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భక్తులకు మరింత సౌకర్యం కల్పించేందుకు రహదారులు, రైల్వే, నదీ మార్గాల అభివృద్ధిపై చర్యలు తీసుకుంటున్నామని, అమరావతి-జగదల్పూర్ మధ్య రవాణా సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకొని కరకట్టల ఎత్తు పెంపు, ఘాట్‌ల నిర్మాణం, రెండో పీట నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో భక్తుల రాకను మరింత సులభతరం చేసే దిశగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం భద్రాచలం అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికల ఫోటోలను మంత్రి పరిశీలించారు. ముందుగా ఉదయం మిథిలా స్టేడియం వద్ద జిల్లా కలెక్టర్ అంకిత్ సెక్టార్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలంబ్రాల కౌంటర్లు, ప్రసాదాల కౌంటర్లు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సెక్టార్ అధికారులు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఎస్పీ రోహిత్ రాజ్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వరకు మెట్రో రైలు విస్తరణకు డిమాండ్

**: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



సంగారెడ్డి, మార్చి 26 (భారత శక్తి) : రాష్ట్ర అసెంబ్లీలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ కీలక అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తామని ముఖ్యమంత్రి గతంలో చేసిన ప్రకటనను గుర్తుచేస్తూ, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రం వరకు మెట్రో సేవలను విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఉండటంతో నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఇక్కడ నివసిస్తూ హైదరాబాద్‌కు రోజువారీ రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు విస్తరణ చేపడితే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అదేవిధంగా మదీనాగూడ నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు జరుగుతున్న రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని అసెంబ్లీలో ప్రస్తావించారు. 2026 నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్ట్ ఆలస్యమవుతుండటంతో ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## నిజాంపేట, పేట్ బషీరాబాద్ స్థలాలే కేటాయించాలి

* **కమిటీ అక్రమాలపై విచారణ జరపాలి: సీఎం రేవంత్‌రెడ్డికి జేఎన్‌జేహెచ్ఎస్ సభ్యుల విజ్ఞప్తి**





హైదరాబాద్ మార్చి 26 (భారత శక్తి): జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ (జేఎన్‌జేహెచ్‌ఎస్) సభ్యులకు గత 16 ఏళ్లుగా జరుగుతున్న అన్యాయంపై విచారణ జరిపించాలని, తమకు కేటాయించిన నిజాంపేట, పేట్ బషీరాబాద్ స్థలాలనే తక్షణమే అప్పగించాలని సొసైటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సభ్యులు తమ ఆవేదనను వెల్లడించారు.

**కమిటీ అక్రమాలపై ధ్వజం:**

* సొసైటీ ఏర్పడిన నాటి నుంచి కొందరు కమిటీ పెద్దలు సభ్యులను తప్పుదోవ పట్టిస్తూ కుట్రలకు పాల్పడ్డారని సభ్యులు ఆరోపించారు.
* నిధుల మళ్లింపు: 2008లో సొసైటీ సభ్యుల నుంచి సుమారు ₹23 కోట్లు వసూలు చేయగా, ప్రభుత్వ ఖజానాకు కేవలం ₹12.33 కోట్లు మాత్రమే జమ చేశారని తెలిపారు. మిగిలిన నిధులను సభ్యుల అనుమతి లేకుండా దుబారా చేశారని ధ్వజమెత్తారు.
* న్యాయపరమైన జాప్యం: 2010లో హైకోర్టు అనుకూల తీర్పు ఇచ్చినప్పటికీ, దానిని సభ్యులకు తెలియనివ్వకుండా దాచిపెట్టి, జనరల్ బాడీ (జీబీ) సమావేశం నిర్వహించకుండానే సుప్రీంకోర్టుకు వెళ్లారని విమర్శించారు.
* నిర్మాణాల్లో జాప్యం: 2017, 2022 సంవత్సరాల్లో సుప్రీంకోర్టు సానుకూల తీర్పులు ఇచ్చినప్పటికీ, కమిటీ పెద్దలు ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తూ సభ్యులను ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు.

* **నిజాంపేట, పేట్ బషీరాబాద్ స్థలాలే ముఖ్యం**

గతంలో రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తమ సమస్యను విన్నవించగా, అధికారంలోకి వచ్చిన వెంటనే పేట్ బషీరాబాద్ స్థలాన్ని అప్పగించినందుకు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఆ స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకోకుండా కమిటీ ప్రతినిధులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. "నగరంలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు నగరం వెలుపల ఎక్కడో సుదూర ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వడం సరైంది కాదు. 16 ఏళ్ల క్రితం మేము ఏ స్థలాల కోసం డబ్బులు చెల్లించామో, అవే స్థలాలను మాకు దక్కేలా చూడాలి." అని సభ్యులు కోరారు.

**90 మంది సభ్యుల మృతి**

సుదీర్ఘ కాలంగా సాగుతున్న ఈ పోరాటంలో ఇప్పటివరకు 90 మంది సభ్యులు కన్నుమూశారని, మరో 200 మందికి పైగా వృద్ధాప్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వారు గుర్తుచేశారు. ముఖ్యమంత్రి తమకు అపాయింట్‌మెంట్ ఇస్తే కమిటీ పెద్దలు చేసిన మోసాలను, అక్రమ కట్టడాల వెనుక ఉన్న వాస్తవాలను ఆయన దృష్టికి తీసుకెళ్తామని సభ్యులు వేడుకున్నారు. బడా జర్నలిస్టుల పేరుతో సాగుతున్న కుట్రలను అరికట్టి, సామాన్య జర్నలిస్టులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఆధునిక సంకేతికతతో పారదర్శకత, వేగం, విశ్వసనీయత పెరుగుతాయ్

**: డిఆర్వో & జిల్లా గణన అధికారి విశ్వేశ్వర నాయుడు**

కడప, మార్చి 26 (భారత శక్తి ) : జనగణన గృహ సర్వేలో ఆధునిక సాఫ్ట్‌వేర్ వ్యవస్థల వినియోగంతో పారదర్శకత, వేగం, విశ్వసనీయత పెరుగుతాయని జిల్లా గణన అధికారి విశ్వేశ్వర నాయుడు తెలిపారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో భారత సెన్సస్-2027 జనగణన కార్యక్రమంకు సంబంధించి నిర్వహణకు సంబంధించి.. మూడవ స్థాయి శిక్షణలో భాగంగా ఫీల్డ్ ట్రైనర్లకు మూడవ రోజు ముగింపు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2027 జనాభా గణనను సమగ్రంగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 1 నుండి 30 వరకు నిర్వహించనున్న జిల్లాలో జరగనున్న సర్వే కి సంబంధించి ఫీల్డ్ ట్రైనర్స్ కు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 2027 జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన మరియు రెండవ దశలో జనాభా గణన నిర్వహించబడుతుందన్నారు. రెండవ దశలో కుల గణన కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి దశను మే 1 నుంచి మే 30 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కడప జిల్లాకు సంబంధించిన మొత్తం 98 మంది ఫీల్డ్ ట్రైనర్లు ఈ శిక్షణలో పాల్గొంటున్నారన్నారు. వీరు శిక్షణ పూర్తిచేసుకున్న అనంతరం, ఏప్రిల్ నెలలో మండల స్థాయిలో ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. కాగా మాస్టర్ ట్రైనర్లు ప్రొఫెసర్లు శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, ఆదిలక్ష్మి, ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ అందించారు. మూడవ రోజు శిక్షణలో భాగంగా కడప కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతంలోని సచివాలయాల పరిధిలో 60 ఇళ్లలో యాప్ ద్వారా సర్వే డేటా సేకరణ చేపట్టే విధానాన్ని ఫీల్డు ట్రైనర్లకు క్షుణ్ణంగా వివరిస్తూ డేటా సేకరణ చేపట్టారు. కాగా మాస్టర్ ట్రైనర్లు ప్రొఫెసర్లు శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, ఆదిలక్ష్మి, ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ అందించారు. ఈ దశలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన మెటీరియల్, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం, అలాగే రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు తదితర సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నల వివరాలను ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని వివరించనున్నట్లు తెలిపారు. అలాగే, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్లైన్లో నమోదు చేసుకొనే విధముగా ప్రత్యేక పోర్టల్ 15 రోజులు ముందుగానే అందుబాటులో వుంటుందన్నారు. సాంకేతిక ఆధారిత డేటా సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిజిటల్ సాంకేతికతల్లో సమాచార సేకరణ, డేటా ఎంట్రీలో ఖచ్చితత్వం, ఫీల్డ్ స్థాయి ధృవీకరణ ప్రక్రియలు వంటి వాటికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఆధునిక సాఫ్ట్‌వేర్ వ్యవస్థల వినియోగంతో పారదర్శకత, వేగం, విశ్వసనీయత పెరుగుతాయని నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, జిల్లా జనగణన ఇన్‌చార్జ్ మోహన్ రమణ, డిప్యూటీ కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

* **డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల పర్యవేక్షణలో భద్రాచలం పట్టణం**
* **భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా 2000 మంది పోలీసులతో ప్రత్యేక నిఘా**
* **ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు : ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 26 (భారతశక్తి): నేడు జరగనున్న భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం, శనివారం జరగనున్న పట్టాభిషేకం మహోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రత్యేక బృందాలతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. సుమారుగా రెండు వేల మంది పోలీసులతో ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్, ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. భద్రాచలం పట్టణం మొత్తం డ్రోన్ కెమెరాలు, సీసీటీవీలతో నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. భద్రాచల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులపాటు పోలీసు వారు విధించే ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.

### నేటి నుండి ఐజేయు (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో

## విజయవాడలో 11వ ప్లీనరీ సమావేశాలు

శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 26 (భారతశక్తి): ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ అనుబంధ యూనియన్ ఏపీయూడబ్ల్యూజె ఆధ్వర్యంలో విజయవాడ నందు ఈనెల 27, 28, 29 తేదీలలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 11వ ప్లీనరీ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్లీనరీని ప్రారంభించనున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రాఘవాచారి ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్, ఐజేయు జాతీయ నాయకులు బల్విందర్ సింగ్, సోమ సుందరం, ఎస్ ఎన్ సిన్హా, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయరాజ్ తదితరులు హాజరుకానున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతున్న దృష్ట్యా ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ అనుబంధ సంస్థ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతానికి ప్రత్యేక కృషి చేశారు. ఈ 11వ ప్లీనరీ సమావేశానికి దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి




350 మంది జర్నలిస్టు ప్రతినిధులు హాజరుకానున్నారు. ముఖ్యంగా ఈ ప్లీనరీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్, ఇంటి పట్టాలు వంటి సంక్షేమ పథకాలు ప్రకటించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో ఈ 11వ ఐజేయు అనుబంధ ఏపీయూడబ్ల్యూజే ప్లీనరీ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ప్లీనరీ పట్ల ఆసక్తిగల జర్నలిస్టు సోదరులందరూ హాజరై ముఖ్యమంత్రి అందించే తీపి కబురును ఆస్వాదిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీయూడబ్ల్యూజే సత్య సాయి జిల్లా అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి.బాబు కోరారు.

# అబుదాబిపై ఇరాన్ క్షిపణి దాడి .. శకలాలు మీద పడి భారతీయుడి మృతి

మార్చి 26: పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు విషాదానికి దారితీశాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబిలో గురువారం జరిగిన ఓ ఘటనలో ఒక భారత జాతీయుడు ప్రాణాలు కోల్పోయారు. మరొక భారతీయుడు గాయపడ్డారు. గగనతలంలో పేల్చివేసిన బాలిస్టిక్ క్షిపణికి చెందిన శకలాలు జనావాసాలపై పడటంతో ఈ ఘోరం జరిగింది. ఈ దుర్ఘటనలో మొత్తం ఇద్దరు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటనపై అబుదాబి మీడియా ఆఫీస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. యూఏఈ గగనతల రక్షణ వ్యవస్థలు ఓ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా అడ్డగించి కూల్చివేశాయని తెలిపింది. అయితే, ఆ క్షిపణి శకలాలు అబుదాబిలోని స్వీహాన్ వీధిలో పడ్డాయని పేర్కొంది. ఈ ప్రమాదంలో ఒక భారత, ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించారని ధృవీకరించింది. గాయపడిన ముగ్గురిలో ఒక యూఏఈ, ఒక జోర్డాన్, ఒక భారత జాతీయుడు ఉన్నారని, వారికి చికిత్స అందిస్తున్నామని వివరించింది. ఈ ఘటనలో పలు వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28 నుంచి మొదలైన ఘర్షణల పర్యవసానంగానే ఈ దాడులు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులు మరణించారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. పశ్చిమాసియాలోని అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలు, వారి మిత్రదేశాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగుతోంది. ఇరాన్ నుంచి వస్తున్న క్షిపణి, డ్రోన్ ముప్పులను తమ గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయని యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వినిపిస్తున్న భారీ శబ్దాలు క్షిపణులను అడ్డగించడం వల్లే వస్తున్నాయని స్పష్టం చేసింది. ఈ ఘటనపై ప్రజలు అనవసరపు వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక వర్గాల నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని అబుదాబి అధికారులు విజ్ఞప్తి చేశారు.

## అసెంబ్లీని నడపలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 26 (భారతశక్తి): ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడుతూ, సభలో కీలకమైన అంశాలపై చర్చను పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ఆటల పోటీలకు తెరతీస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ వంటి కీలక పద్దులపై చర్చలు కొనసాగుతుండగా ఆటల పోటీలు ఎందుకని ప్రశ్నించారు. ఇదే అంశాన్ని తాను అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని, కానీ ఆయన వద్ద సమాధానం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కీలకమైన అంశాలపై చర్చలు జరగాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు మైదానాలలో ఆటలు ఆడుతుంటే ప్రజలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహించాలని నిర్ణయించిందని, కీలక అంశాలపై చర్చ సమయంలో ఇది సరికాదని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ సమావేశాలను ఆటలపోటీల వంటి కార్యక్రమాల పేరుతో వృథా చేయడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దులపై చర్చకు సమయం కేటాయించకుండా సభా సమయాన్ని క్రీడలకు కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## ఈ రెండు రంగాలకు అత్యంత ప్రాధాన్యం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 26 (భారతశక్తి): తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రెండు రంగాలకు కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా కోత విధించే ప్రసక్తే లేదని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చారు. గురువారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. ఆరోగ్యశ్రీ పథకం కింద బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు మూతపడుతున్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని సీఎం కొట్టిపారేశారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వం రూ. 627 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను మిగిల్చిందని, ఆ భారాన్ని మోస్తూనే పథకం పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 8 నుంచి ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వ ఆసుపత్రులకు రూ. 927 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు రూ. 1,480 కోట్లు కలిపి మొత్తం రూ. 2,408 కోట్లు చెల్లించామని వివరించారు. ప్రస్తుతం చెల్లించాల్సిన రూ. 727 కోట్ల బకాయిల్లో అత్యధికం గత ప్రభుత్వానివేనని తెలిపారు. రాష్ట్రంలోని 35 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న బోధనాసుపత్రులకు రోగులు వెళ్లడం లేదని, అక్కడ వైద్యుల కొరత ఉందని సీఎం అంగీకరించారు. ఈ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ఆరోగ్యశ్రీ రోగులను అక్కడికి రిఫర్ చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. వాటి పాలనా పర్యవేక్షణకు గ్రూప్ 1 స్థాయి అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అల్వాల్, ఎల్బీనగర్, సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీలుగా మారుస్తామని, రూ. 3,000 కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం నిర్మిస్తామని ప్రకటించారు. సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, ఇప్పటివరకు రూ. 2,046 కోట్లు విడుదల చేశామని చెప్పారు. కులగణన సమాచారం ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అందించి భరోసా కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఇరాన్ చమురు కొనుగోలు వార్తలపై క్లారిటీ ఇచ్చిన రిలయన్స్ ఇండస్ట్రీస్

మార్చి 26: ఇరాన్ నుంచి ముడి చమురు కొనుగోలు చేసినట్లు తమపై వస్తున్న వార్తలను రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) తీవ్రంగా ఖండించింది. ఈ కథనాలు పూర్తిగా నిరాధారమైనవి అని కొట్టిపారేసింది. ఈ మేరకు గురువారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. సముద్ర మార్గంలో చిక్కుకుపోయిన ఇరాన్ ముడి చమురుపై అమెరికా ప్రభుత్వం తాత్కాలికంగా ఆంక్షలను సడలించడంతో, రిలయన్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకుందని పలు మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ నుంచి రిలయన్స్ సుమారు 5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును కొనుగోలు చేసిందని ఈ కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే రిలయన్స్ స్పందించింది. "ఇరాన్‌కు చెందిన ముడి చమురును కంపెనీ కొనుగోలు చేసిందంటూ ఇటీవలి మీడియా నివేదికలను రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తోంది. ఈ నివేదికలు నిరాధారమైనవి. ప్రజలను తప్పుదారి పట్టించేలా, తప్పుడు వాదనలకు దారితీసేలా ఉన్నాయి" అని కంపెనీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. వార్తలను ప్రచురించే ముందు సంబంధిత మీడియా సంస్థలు వాస్తవాలను ధృవీకరించుకోవాలని హితవు పలికింది. గత వారం, అమెరికా ఆర్థిక శాఖ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే నౌకల్లో నింపి, సముద్రంలో చిక్కుకుపోయిన ఇరాన్ చమురు అమ్మకానికి స్వల్పకాలిక అధికారాన్ని మంజూరు చేసింది. ఈ చర్య ద్వారా ప్రపంచ సరఫరాను వేగంగా పెంచవచ్చని, అదే సమయంలో టెహ్రాన్‌పై ఒత్తిడిని కొనసాగించవచ్చని డొనాల్డ్ ట్రంప్ పరిపాలన యంత్రాంగం భావిస్తున్నట్లు ఆర్థిక శాఖ పేర్కొంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ, "ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి ఈ చర్య తీసుకున్నాం. మార్చి 20 నాటికి ఇప్పటికే నౌకల్లో లోడ్ చేసిన చమురుకు మాత్రమే ఈ అధికారం వర్తిస్తుంది" అని తెలిపారు. ఏప్రిల్ 19 వరకు ఈ వెసులుబాటు అమల్లో ఉంటుందని ట్రెజరీ జనరల్ లైసెన్స్‌లో పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో సుమారు 140 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి అందుబాటులోకి వస్తుందని, సరఫరాపై ఒత్తిడి తగ్గుతుందని బెస్సెంట్ వివరించారు. ఆంక్షలు విధించిన ఇరాన్ చమురులో ఎక్కువ భాగం చైనా వంటి దేశాలు చౌకగా నిల్వ చేసుకుంటున్నాయని, ఈ తాజా నిర్ణయంతో టెహ్రాన్ ప్రాబల్యాన్ని తగ్గించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాల మధ్య తమపై వచ్చిన ఆరోపణలను రిలయన్స్ ఖండించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పశ్చిమాసియా యుద్ధం.. రేపు ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ కీలక సమావేశం

మార్చి 26 : పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో సమావేశం కానున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎంలతో మాట్లాడనున్నారు. పశ్చిమాసియాలో 27 రోజులుగా యుద్ధ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. యుద్ధానికి అమెరికా తాత్కాలిక విరామం ప్రకటించినప్పటికీ, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సంఘర్షణ కొనసాగుతోంది.

* **సంక్లిష్ట పరిస్థితులు సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం**

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఇది అందరికీ పరీక్షా సమయమని అన్నారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమిండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని సూచించారు. కాగా, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్టు తెలుస్తోంది.

## భాగ్యనగరంలో శ్రీరామనవమి శోభాయాత్ర.. ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, మార్చి 26 (భారతశక్తి): శ్రీరామనవమి సందర్భంగా రేపు హైదరాబాద్ నగరంలో శోభాయాత్ర నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు రేపు శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉన్న మార్గాల్లో వాహనాలకు అనుమతి ఉండదు. ట్రాఫిక్‌ను ఇతర మార్గాలకు మళ్లిస్తారు.

**ట్రాఫిక్ మళ్లింపు ఇలా...**

* సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి క్రాస్ రోడ్స్ వైపు మళ్లించనున్నారు.
* మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడి జంక్షన్ వైపు మళ్లిస్తారు.
* ఎంజే బ్రిడ్జి, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లిస్తారు.
* అబిడ్స్ జీపీవో, సుల్తాన్‌బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు.

## చంద్రబాబు పక్కా ప్రణాళికతో ఉన్నారు: కుప్పంలో నారా భువనేశ్వరి

అమరావతి, మార్చి 26 (భారతశక్తి): రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమల రాకతో కుప్పం నియోజకవర్గానికి మహర్దశ పట్టనుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు దీనికోసం ఒక సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. తన నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా మూడో రోజైన గురువారం ఆమె పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శాంతిపురం మండలంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం, రామకుప్పంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత శాంతిపురంలోని నివాసంలో స్థానిక టీడీపీ నేతలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఐటీడీపీ కార్యకర్త రవి కుటుంబాన్ని, ఇతర అనారోగ్య సమస్యలతో మరణించిన పార్టీ



కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రామకుప్పంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావడంతో ఆమె వారితో కలిసి కిలోమీటరు దూరం నడిచారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. "సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదల ఆకలి తీర్చిన మహనీయుడని కొనియాడారు. దేశంలోనే మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేశారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, సంజీవని ఆరోగ్య పథకం వంటి హామీలను అమలు చేస్తున్నారని వివరించారు. హంద్రీనీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని, పరిశ్రమల రాకతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే చంద్రబాబు లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## ఆస్ట్రేలియాలోకి ఇరాన్ పౌరులకు 'నో ఎంట్రీ'

మార్చి 26: పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ నుంచి వచ్చే సందర్శకులపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసింది. ఆస్ట్రేలియా హోం వ్యవహారాల శాఖ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్ పాస్‌పోర్ట్ కలిగిన వారు ఆస్ట్రేలియాలోకి ప్రవేశించడానికి అనుమతి లేదని తెలిపింది. అంతేకాకుండా, ఇప్పటికే జారీ చేసిన వీసాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ఇరాన్ తన సైనిక కార్యకలాపాలను పెంచుతూ ప్రాంతీయ అస్థిరతకు కారణమవుతోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆస్ట్రేలియా ప్రధాని పేర్కొన్నారు. అమెరికా, ఇతర మిత్రదేశాలతో కలిసి ఇరాన్‌పై అంతర్జాతీయ ఒత్తిడిని పెంచే వ్యూహంలో భాగంగానే ఆస్ట్రేలియా ఈ అడుగు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ ఆకస్మిక నిర్ణయంతో ఆస్ట్రేలియాకు వెళ్లాలనుకుంటున్న ఇరాన్ విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారవేత్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## పుతిన్ నుంచి ఇరాన్‌కు డ్రోన్ల డెలివరీ.. అమెరికా కదలికలపై రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ చేరవేత!

మార్చి 26: అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో భీకర యుద్ధం చేస్తున్న ఇరాన్‌కు రష్యా అండగా నిలుస్తోంది. ఒక మంచి స్నేహితుడిగా కేవలం మాటలకే పరిమితం కాకుండా... రష్యా ఇప్పుడు ఇరాన్‌కు సైనిక, నిఘా సహాయాన్ని భారీగా పెంచినట్లు పాశ్చాత్య దేశాల ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి.

* **పాశ్చాత్య దేశాల ఇంటెలిజెన్స్ వర్గాలు ఏం చెబుతున్నాయంటే..**

డ్రోన్లు, నిత్యావసరాలు: రష్యా తన వద్ద ఉన్న డ్రోన్లను (ముఖ్యంగా ఇరాన్ డిజైన్లతో రష్యాలో తయారైన గెరాన్2 వంటివి) దశలవారీగా ఇరాన్‌కు పంపిస్తోంది. ఈ నెలాఖరుకు ఈ రవాణా ప్రక్రియ పూర్తి కానుంది. యుద్ధం కారణంగా ఇరాన్‌లో ఏర్పడిన ఆహారం, ఔషధాల కొరతను తీర్చడానికి కూడా రష్యా తన వంతు సాయం చేస్తోంది. రియల్ టైమ్ ఇంటెలిజెన్స్: అమెరికా యుద్ధ నౌకలు, విమానాల కదలికలను రష్యా తన శాటిలైట్ల ద్వారా పర్యవేక్షించి, ఆ సమాచారాన్ని 'రియల్ టైమ్'లో ఇరాన్‌కు చేరవేస్తోంది. దీనివల్ల ఇరాన్ తన క్షిపణి దాడులను మరింత కచ్చితత్వంతో చేయగలుగుతోందని నిపుణులు భావిస్తున్నారు. బుషెహర్ ప్లాంట్ నుంచి తరలింపు: ఇరాన్‌లోని బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సమీపంలో మంగళవారం క్షిపణి పడటంతో రష్యా అప్రమత్తమైంది. అక్కడ పనిచేస్తున్న 163 మంది రష్యా సిబ్బందిని (రోసాటమ్ ఉద్యోగులు) సురక్షితంగా ఇరాన్‌ఆర్మేనియా సరిహద్దుకు తరలించింది. ప్రస్తుతం అక్కడ కేవలం పరికరాలను పర్యవేక్షించేందుకు కొంతమంది మాత్రమే మిగిలి ఉన్నారు.

## మోత ప్రారంభం.. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నయారా

మార్చి 26 (భారతశక్తి): పశ్చిమాసియా యుద్ధం వల్ల అంతర్జాతీయంగా క్రూడాయిల్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్న తరుణంలో, దేశీయంగా ఇంధన ధరల సెగ మొదలైంది. ముఖ్యంగా ప్రైవేట్ చమురు దిగ్గజం నయారా ఎనర్జీ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు వాహనదారులకు పెద్ద షాక్ ఇచ్చింది. రష్యాకు చెందిన 'రాస్‌నెఫ్ట్' భాగస్వామ్యం ఉన్న ఈ సంస్థ... పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచుతూ సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టింది. నయారా ఎనర్జీ దేశ వ్యాప్తంగా ఉన్న తన 7,000 అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 వరకు ధరలను పెంచింది. కొన్ని రాష్ట్రాల్లో వ్యాట్ ప్రభావంతో ఈ పెంపు రూ. 5.30 కి కూడా చేరింది. ఇండస్ట్రియల్ డీజిల్ ధరను లీటరుకు ఏకంగా రూ. 22 పెంచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల అస్థిరత, సప్లై చైన్ సమస్యలనే కారణాలుగా చూపుతూ ఈ పెంపును తక్షణమే అమలులోకి తెచ్చారు. అయితే, ఊరట కలిగించే విషయం ఏంటంటే... మార్కెట్‌లో 90 శాతం వాటా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం, మరో ప్రైవేట్ దిగ్గజం రిలయన్స్‌బీపీ ప్రస్తుతానికి సాధారణ ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. యుద్ధం ముదురుతున్న కొద్దీ ప్రభుత్వ రంగ సంస్థలు కూడా రేట్లను పెంచుతాయేమోనన్న భయంతో వాహనదారులు బంకుల వద్ద క్యూ కడుతున్నారు. పశ్చిమాసియా సంక్షోభం ఇప్పట్లో ముగియకపోతే దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలు ఎక్కడికో వెళతాయనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.

# మల్కాజ్గిరి కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ లో సుర్వి హాస్పిటల్ ప్రారంభం






మల్కాజ్గిరి మార్చి 26 (భారత శక్తి) : మల్కాజ్గిరి కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ చౌదరిగూడాలో నూతనంగా ఏర్పాటు చేసిన సుర్వి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం చాలా ముఖ్యమని, ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. ఇలాంటి ఆసుపత్రులు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథిని శాలువాతో సన్మానించారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మర్యాదపూర్వకంగా పోలీసు అధికారులను కలిసి సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు






మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మార్చి 26 ( భారత్ శక్తి): పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. సైదయ్య, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌లను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ఎస్సీ సెల్ చైర్మన్ కొలిపాక సాయికిరణ్, మేడ్చల్ జిల్లా సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే మేడ్చల్ జిల్లా మహిళా కన్వీనర్ గండి సునీత, జవహర్ నగర్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డమీద విజయ్ హాజరయ్యారు. ఇంకా కాంగ్రెస్ యువ నాయకులు దార ప్రశాంత్, మహమ్మద్ రఫీ కూడా పాల్గొని పోలీసు అధికారుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజల భద్రత కోసం పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.

## రేపు మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో 'మందు' బంద్

* **శ్రీరామనవమి పండుగ దృష్ట్యా సీపీ అవినాష్ మహంతి ఉత్తర్వులు**

నేరేడ్‌మెట్, మార్చి 26 (భారత శక్తి) : శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో శుక్రవారం మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. రేపు (మార్చి 27న) ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ కమిషనర్ అవినాష్ మహంతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**వైన్ షాపులు, బార్లు క్లోజ్**




కమిషనరేట్ పరిధిలోని అన్ని వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, మిలిటరీ క్యాంటీన్లను నిర్ణీత సమయం వరకు మూసి ఉంచాలని సీపీ స్పష్టం చేశా అయితే, స్టార్ హోటళ్లు మరియు గుర్తింపు పొందిన (రిజిస్టర్డ్) క్లబ్‌లలోని బార్లకు మాత్రం ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుందని నోటిఫికేషన్‌లో వివరించారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ చట్టం, 1968లోని సెక్షన్ 20 ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు సీపీ తెలిపారు. ప్రజలందరూ ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని, నిబంధనలను అతిక్రమించి ఎవరైనా మద్యం విక్రయాలు జరిపితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓలు, ఏసీపీలకు ఆదేశాలు వెళ్లాయి.

## అడ్డా కూలి కి వెళ్లిన మహిళా హత్య

జవహర్ నగర్, మార్చి 26 (భరత్ శక్తి) : జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరదిలో దాసరి యెల్లయ్య, తండ్రి పేరు లేట్ శివాజీ, వయసు 28 సంవత్సరాలు, వృత్తి కూలి, ప్రస్తుతం దేవేందర్ నగర్, జవహర్‌నగర్, కాప్రా మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నివాసం ఉంటున్నాడు. ఇతని స్వగ్రామం మహబూబ్‌నగర్ జిల్లా, అమంగల్ మండలం, మంగళపల్లి గేట్ వద్ద ఉన్న చెన్నకేశవ కాలనీ. ఇతనికి నలుగురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. వారిలో మూడో చెల్లెలు ద్యావేరంగుల విజయ, భర్త లేట్ హనుమంత్, వయసు 35 సంవత్సరాలు, వృత్తి కూలి. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు — శివ (14 సంవత్సరాలు), చరణ్ (12 సంవత్సరాలు). ఆమె ప్రతిరోజూ దమ్మాయిగూడ కూలీ అడ్డాకు పని కోసం వెళ్తుంది. తేదీ 2503 2026 తేదీన మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో విజయ ఇంటి నుండి బయటకు వెళ్లి, తన పిల్లలకు "మేసన్ కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు తీసుకుని రాత్రి 8 గంటల లోపల వస్తాను" అని చెప్పింది. కానీ ఆ రాత్రి ఆమె తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయం తెలిసిన ఆమె అన్న సమీప ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ కనబడలేదు. గతంలో కూడా ఆలస్యంగా వచ్చిన సందర్భాలు ఉండటంతో పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వలేదు. తేదీ 26032026 తేదీన ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఫిర్యాదుదారుడి బంధువు లక్ష్మికి ఒక ఫోన్ కాల్ వచ్చి, దమ్మాయిగూడలో మణిషా వైన్స్ వెనకాల పొదలలో ఓ మహిళ మృతదేహం పడివుందని, ఆమె ఫోటో కూడా పంపించారు. ఆ ఫోటో చూసిన ఫిర్యాదుదారు మరియు కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి చూసి, అది విజయ మృతదేహమని గుర్తించారు. ఫిర్యాదుదారు ప్రకారం, అతని మేనత్త కూతురు యశోద (అంబేద్కర్ నగర్, జవహర్‌నగర్) మరియు బాలస్వామి (శాంతి నగర్, జవహర్‌నగర్) తరచూ విజయతో



గొడవపడుతూ, కొట్టడంతో పాటు ఆమె దగ్గర డబ్బులు కూడా తీసుకునేవారు. ముఖ్యంగా గత కొన్ని రోజులుగా బాలస్వామి ఆమెను వేధిస్తున్నాడని తెలిపారు. విజయ ముఖంపై గాయాలు ఉండటం మరియు రక్తస్రావం కనిపించడం వల్ల, బాలస్వామి ఆమెను హత్య చేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నాడు. కావున ఇట్టి విషయంపై తగిన చర్య తీసుకోవాలని ఫిర్యాదారుడు పేర్కొన్నాడు.




## పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

* **47,840 గజాల పార్కులు, రహదారి స్థలాల స్వాధీనం**

పటాన్‌చెరు, మార్చి 26 (భారత శక్తి) : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాటిఘనాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. 92 ఎకరాల పరిధిలోని లేఅవుట్‌లో అన్యాక్రాంతమైన పార్కులు, రహదారులు, ప్రజావసరాల స్థలాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**ఫిర్యాదు అందిన మూడు రోజుల్లోనే..**

సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై హైడ్రా వేగంగా స్పందించింది. బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అధికారులు, గురువారం ఉదయాన్నే ఆక్రమణల తొలగింపు చేపట్టారు.

**కుట్ర బయటపడిందిలా:**

పాటిఘనాపూర్‌లో 1980లో 92 ఎకరాల విస్తీర్ణంలో 1109 ప్లాట్లతో 'ఆనందనగర్ కాలనీ' పేరుతో లేఅవుట్ వెలిసింది. తర్వాతి కాలంలో ఈ స్థలాన్ని వ్యవసాయ భూమిగా చిత్రించి, నకిలీ పాస్‌బుక్కులు సృష్టించి ఇతరులకు



విక్రయించినట్లు ఫిర్యాదులు అందాయి. విచారణ చేపట్టిన అధికారులు లేఅవుట్ నిబంధనలను ఉల్లంఘించి పార్కులు, రహదారులను కబ్జా చేసినట్లు గుర్తించారు.

**స్థలాల విముక్తి:**


ప్రీకాస్ట్ బ్రిక్స్‌తో నిర్మించిన ప్రహరీ గోడలు, అక్రమ షెడ్డులను హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. మొత్తం 47,840 గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఇవి 'పార్కు స్థలాలు' అని తెలుపుతూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు. రహదారి స్థలాలను గుర్తించి హద్దులు నిర్ణయించడంతో పాటు, పార్కు స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేశారు.

## రేపు శ్రీరామనవమి శోభాయాత్ర: నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, మార్చి 26 (భారత శక్తి) : నగరంలో శుక్రవారం నిర్వహించనున్న శ్రీరామనవమి శోభాయాత్రను పురస్కరించుకుని ట్రాఫిక్ పోలీసులు పలు ఆంక్షలు విధించారు. ఉదయం 9 గంటలకు సీతారాంబాగ్ ఆలయం నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర సుల్తాన్‌బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో యాత్ర సాగే మార్గాల్లో ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు వాహనాల మళ్లింపులు అమలులో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ వెల్లడించారు.

**ప్రధాన మళ్లింపు పాయింట్లు:**

* సీతారాంబాగ్ మల్లేపల్లి: ఆసిఫ్ నగర్ నుంచి భోయిగూడ కమాన్ వైపు వచ్చే వాహనాలను మల్లేపల్లి ఎక్స్ రోడ్ వద్ద విజయ్ నగర్ కాలనీ, నాంపల్లి వైపు మళ్లిస్తారు.
* భోయిగూడ కమాన్ అఘాపురా: దారుసలాం నుంచి వచ్చే ట్రాఫిక్‌ను అఘాపురా ఎక్స్ రోడ్ వద్ద ఘోడేకీఖబర్ లేదా నాంపల్లి వైపు మళ్లిస్తారు.




* గాంధీ విగ్రహం పురానాపూల్: పురానాపూల్ నుంచి గాంధీ విగ్రహం వైపు వచ్చే వాహనాలను పురానాపూల్ ఎక్స్ రోడ్ వద్ద కర్వాన్, కుల్సుంపురా వైపు మళ్లిస్తారు.
* ఎంజే మార్కెట్ అబిడ్స్: నాంపల్లి, అబిడ్స్ నుంచి ఎస్.ఏ బజార్ వైపు వెళ్లే వాహనాలను ఎంజే మార్కెట్ వద్ద జాంబాగ్, పుత్లీబౌలి వైపు మళ్లిస్తారు.
* కోఠి చాదర్‌ఘాట్: చాదర్‌ఘాట్ నుంచి పుత్లీబౌలి వైపు వచ్చే ట్రాఫిక్‌ను రంగమహల్ వద్ద సీబీఎస్, అఫ్జల్‌గంజ్ వైపు మళ్లిస్తారు.
* నారాయణగూడ బడీచౌడి: నారాయణగూడ నుంచి బడీచౌడి వైపు వచ్చే వాహనాలను కాచిగూడ ఎక్స్ రోడ్ వద్ద స్టేషన్ రోడ్డు వైపు మళ్లిస్తారు.

**రద్దీగా ఉండే ప్రాంతాలు:**

బేగంబజార్ ఛత్రీ, అఫ్జల్‌గంజ్, శివాజీ బ్రిడ్జ్, సీబీఎస్, రంగమహల్ జంక్షన్, పుత్లీబౌలి, కోఠి ఆంధ్ర బ్యాంక్, అబిడ్స్ జీపీఓ, ఎంజే మార్కెట్, చాదర్‌ఘాట్, కాచిగూడ ప్రాంతాల్లో తీవ్ర వాహన రద్దీ ఉండే అవకాశం ఉంది.

**వాహనదారులకు సూచన:**

యాత్ర జరిగే సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. అత్యవసర సహాయం లేదా సమాచారం కోసం 9010203626 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## పెన్షన్ భిక్ష కాదు.. అది శ్రమజీవుల హక్కు!



హైదరాబాద్, మార్చ్ 26 (భారత శక్తి): రిటైర్మెంట్ బెనిఫిట్స్ పేరిట ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇస్తున్నామన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అవాస్తవం మాత్రమే కాదు, విశ్రాంత ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. పెన్షన్ అనేది ప్రభుత్వం వేసే 'భిక్ష' కాదని, అది ఉద్యోగి తన సర్వీసు కాలంలో దాచుకున్న 'బకాయి' అని 1982లోనే సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. GPF, లీవ్ ఎన్‌కాష్‌మెంట్, ఇన్సూరెన్స్ వంటివన్నీ ఉద్యోగుల సొంత సొమ్ములే. కోటి రూపాయలనేది గాలి మాట.. సగటున అందేది 35 నుండి 50 లక్షలు మాత్రమే. విలాసాలకు, ప్రచారాలకు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, బకాయిలు అందక చనిపోయిన 61 మంది పెన్షనర్ల ఆర్తనాదాలను వినకపోవడం శోచనీయం. పాలకులు ఇప్పటికైనా అపోహలు కల్పించడం మాని, విశ్రాంత జీవుల చట్టబద్ధమైన హక్కులను గౌరవించాలి.

**- ఇంజమూరి రఘునందన్,**
**పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర**

## బిల్డింగ్ పైనుండి దూకిన మహిళ... చికిత్స పొందుతూ మృతి

ఎల్బీనగర్ మార్చి 26 (భారత శక్తి): చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్న మన్య శివకుమార్ భార్య మన్య మాధవి (35) కుటుంబ కలహాల నైపథ్యంలో వారు నివాసం ఉంటున్న బిల్డింగ్ పైనుండి కిందకు దూకగా బలమైన గాయాలవడంతో ఆమె భర్త శివకుమార్ దగ్గరలో ఉన్న ఓమ్ని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించగా, మన్య మాధవి చికిత్స పొందుతూ గురువారం



మధ్యాహ్నం మరణించింది. ఆమె మృతిపై అనుమానంతో భర్త శివకుమార్ పై మృతురాలి తండ్రి బాశెట్టి శ్రీను చైతన్యపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదులు తెలిపారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.